నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY






రిపోర్టర్లు కావలెను

గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటీధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు

"ఆంధ్రప్రదేశ్"లోని అని జిల్లాలకు

"స్టాఫ్ రిపోర్టర్లు"మరియు "మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999



గురువారం 25-07-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 97 రూ॥ 6.00




# పద్దులో తెలంగాణకు పైసా లేదు!






- రూపాయిచ్చేందుకు కూడా మనసురాలేదు!!
- అరవై ఏళ్ల తెలంగాణ గోస బీజేపీకి పట్టదా!





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888



పోలవరం


ప్రాణహిత.. చేవెళ్ల

- పోలవరానికి జాతీయ హెూదా ఇచ్చారు.
- ప్రాణహిత.. చేవెళ్ళకు జాతీయ హెూదా ఇవ్వలేదు.





## బడ్జెట్ తెలంగాణకు పేరుకు సైతం చోటు లేదు!

## 8 సీట్లిచ్చినా నిధులివ్వాలనిపించలేదా! బీజేపికి సీట్లు ఇవ్వడమే తప్పా!

- తెలంగాణ ఏర్పాటుపై ఇంకా కోపమా!
- తెలంగాణ రావడమే బీజేపికి ఇష్టం లేదా!
- బడ్జెట్ లో తెలంగాణ ఊసు కూడా వుండదా!
- ఎన్ని విజ్ఞాపనలు చేసినా మనసు రాలేదా!
- విభజన వల్ల ఏపి నష్టపోయిందా!
- అరవై ఏళ్ల ఆకలి తెలంగాణ కనిపించలేదా!
- తెలంగాణకు రావడమే శాపమా!
- చిన్న రాష్ట్రాల ఏర్పాటే బీజేపి అభిమతమన్నారు.
- తెలంగాణ ఏర్పాటును కించపరుస్తున్నారు.
- తల్లిని చంపి బిడ్డను బతికించారన్నారు.
- తలుపులు మూసి తెలంగాణ ఇచ్చారన్నారు.
- అయినా తెలంగాణ ప్రజలు బిజేపిని ఆదరించారు.
- తెలంగాణ బీజేపి నేతలు ఏం చేస్తున్నారు?

హైదరాబాద్,నేటిధాత్రి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ లో తెలంగాణ ప్రస్తావన లేదు. పద్దులో తెలంగాణకు కనీసం పైసా కనిపించలేదు. ఇది తెలంగాణ వాదులు, ప్రతిపక్షాలు చేస్తున్న ప్రధాన ఆరోపణ. కేంద్రం లోని ఎన్డీఏ ప్రభుత్వం తమ మిత్రపక్షాల రాష్ట్రాలకు అమితమైన ప్రాదాన్యత కల్పించాయి. అందుకు ఎవరూ వ్యతిరేకం కాదు. కానీ మిగతా రాష్ట్రాల అభ్యర్ధనలు కేంద్రం పరిగణలోకి తీసుకోలేదన్నదే వినిపిస్తున్న ప్రధాన వాదన. అవును. ఇది ముమ్మాటికీ నిజం అనే తీరుగానే కేంద్ర ప్రభుత్వం వ్యవహరించింది. ఆంద్రప్రదేశ్ కు నిధులు ఇవ్వడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. కానీ అదే సమయంలో తెలంగాణకు కూడా సముచితమైన ప్రాధాన్యత కల్పిస్తే ఎంతో బాగుండేది. ఆంద్రప్రదేశ్ మీద కురిపించిన ప్రేమలో కొంత చూపించినా తెలంగాణ సమాజం ఎంతో హర్షించేది. గత శాసనసభ ఎన్నికల సమయంలో బిజేపి కేంద్ర పెద్దలు తెలంగాణలో అధికారంలోకి రావాలని ఆశించారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో తెలంగాణకు బిజేపి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. కానీ చెప్పిన మాటలకు, చేతలకు ఏ మాత్రం పొంతన లేదని నిరూపించారు. ఇది సగటు తెలంగాణ వాది మనసులో భావన. ఎందుకంటే విభజన చట్టంలో అనేక అంశాలు చేర్చారు. అందుకు బిజేపి కూడా సమ్మతించింది. విభజన చట్టంలో తెలంగాణకు ఇస్తామని పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు అమలు కాలేదు. కనీసం తెలంగాణ నుంచి 8 సీట్లిస్తే కూడా బిజేపి పెద్దలు కనికరం చూపలేదన్నది వినిపిస్తున్న మాట. పార్లమెంటు ఎన్నికలకు ముందు ముసుగులో గిరిజన యూనివర్సిటీ మొదలుపెట్టారు. ఈ బడ్జెట్ లో దానికి నిధుల కేటాయింపులు జరగలేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై ప్రకటన వస్తుందని అందరూ ఆశించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీపై ఎలాంటి ముచ్చట లేదు. కానీ ఎన్నికల ముందు వరంగల్ లో సభ ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు. ఇప్పుడు ఆ విషయం మర్చిపోయారు. తెలంగాణలో ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించాలని గతం నుంచి కోరుతున్నారు. కేంద్రం సహకరించలేదు. దాంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మొదలుపెట్టింది. పూర్తి చేసింది. ఇప్పుడు పాలమూరు-రంగారెడ్డి పథకానికైనా నిధులిస్తారేమో అని ఆశించారు. ఇలా అనేక ఆశలు తెలంగాణ ప్రజలు పెట్టుకున్నారు. కానీ బిజేపి కేంద్ర పెద్దలు తెలంగాణ మీద ప్రేమను చూపించలేకపోయారు. ఆంధ్రప్రదేశ్ విషయంలో ప్రతిసారీ అండర్ ఆక్ట్ అంటూ ఆర్ధిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పుకొచ్చారు. మరి అదే అండర్ ఆక్ట్ అనేది తెలంగాణకు కూడా వర్తిస్తుందనేది మాత్రం వదిలేశారు. ఇది వివక్ష కాదా! తెలంగాణ మీద నిర్లక్ష్యం కాదా! తెలంగాణ అంటే బిజేపికి ఇసుమంతైనా ఇష్టం లేదా అనే ప్రశ్నలు ముందుకు వచ్చే అవకాశం లేకపోలేదు. పార్లమెంటు ఎన్నికలలో 8 సీట్లిచ్చినా తెలంగాణ మీద ఎందుకు పట్టింపు లేదనే ప్రశ్నలు ఉత్పన్నం కాకమానవు. బడ్జెట్ పరంగా అన్ని రాష్ట్రాలకు వచ్చే నిధులు తప్ప, అదనంగారూపాయిచ్చేందుకు కూడా మనసురాలేదా? అని తెలంగాణ వాదులు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ బిజేపి నేతలకు కేంద్ర పెద్దలు సమాధానం లేకుండా చేశారు. దాంతో తెలంగాణ ఏర్పాటుపై ఇంకా కోపముందా? అనే చర్చకు ఆస్కారమిచ్చి నట్లైతోంది. తెలంగాణ విడిపోవడం మూలంగా ఏపి ఆర్ధికంగా నష్టపోయిందనే భావన వున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఉమ్మడి రాష్ట్రంలో అరవై ఏళ్లు తెలంగాణ నలిగిపోయిందనే విషయం తెలియందా? అరవై ఏళ్ల తెలంగాణ గోస బిజేపి పట్టదా! అని బిఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ నిలదీస్తోంది. బిజేపి అంటే ఎంతో ప్రేమతో, గౌరవంతో తెలంగాణ సమాజం 8 సీట్లు ఇవ్వడమే తప్పా! అన్న చర్చకు ఆ పార్టీయే అవకాశమిచ్చినట్లైంది. కనీసం బడ్జెట్ లో తెలంగాణ ఊసు కూడా వుండదా! అన్నది ఆత్మ గౌరవంతో ముడిపడిన అంశంగా మారిపోతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎనిమిది నెలల కాలంలో అనేక సార్లు ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చారు. మూడోసారి ముచ్చటగా కొలువైన ప్రధాని మోడీని తర్వాత కూడా కలిశారు. అయినా తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి ప్రేమ కలగలేదు. ఎన్ని విజ్ఞాపనలు చేసినా మనసు రాలేదా! అనే మాటలే సర్వత్రా వినిపిస్తున్నాయి. 2014లోనే పోలవరానికి జాతీయ హెూదా ఇచ్చారు. అప్పటి నుంచి నిధులు సమకూర్చుతూనే వున్నారు. ఏపిలో నీటికి కొరత లేదు. ప్రాజెక్టులు తక్కువేం లేవు. పోలవరం నిర్మిస్తే తెలంగాణకు అభ్యంతరం లేదు. పోలవరం నిర్మాణం కోసం తెలంగాణ లోని ఏడు మండలాలలను 2014 తొలి క్యాబినెట్ లోనే విలీనం చేసినా అభ్యంతరం ఎవరూ చెప్పలేదు. విభజన వల్ల ఏపి నష్టపోయిందా! అదే నిజమనుకుంటే ఏర్పడిన తెలంగాణ అభివృద్ధి కూడా అంతే అవసరం అన్నది బిజేపి పెద్దలకు కనిపించడం లేదా? ఉమ్మడి రాష్ట్రంలో కలిసి వుంటే తెలంగాణ అభివృద్ధి ఎన్ని సంవత్సరాలైనా సాధ్యం కాదనే ప్రత్యేక రాష్ట్రం కోరుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అడుగడుగునా అన్యాయం జరుగుతుందనే తెలంగాణ ఉద్యమం చేశారు. ఉమ్మడి పాలకులు తెలంగాణ అభివృద్ధికి సహకరించడం లేదనే పోరాటాలు చేశారు. ఇక కలిసుంటే తెలంగాణ మరింత ఆకలితో అలమటించే రోజులొస్తాయనే తెలంగాణ సమాజం ఉద్యమం చేసింది. తెలంగాణ వస్తే తప్ప నీళ్లు రావు. నిధులు అందవు. కలిసివున్నన్ని రోజులు కొలువులు కూడా రావనే తెలంగాణ సమాజం ఏకమై పోరాటం చేసి రాష్ట్రం సాధించుకున్నది. ఈ విషయాలు బిజేపి పెద్దలకు తెలియవా? అరవై ఏళ్ల ఆకలి తెలంగాణ కనిపించలేదా! చిన్న రాష్ట్రాల ఏర్పాటే బిజేపి అభిమతమన్న సిద్ధాంతం మేరకే తెలంగాణ వచ్చింది. అది ఇప్పటి బిజేపి పెద్దలు ఆ కట్టుబాటు కప్పదాటుతున్నారా! నిజం చెప్పాలంటే కేంద్రం అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలి. కానీ రాజకీయంగా తెలంగాణలో ఎదగాలని ఓ వైపు చూస్తూనే మరో వైపు పదే పదే కించపర్చిన సందర్భం చూశాం. 2014 ఎన్నికల నుంచి అనేక మార్లు, సమయం సందర్భం లేకున్నా ప్రధాని మోడీ తెలంగాణపై తన అక్కసును వెళ్లగక్కుతూనే వున్నారు అనేది బిఆర్ఎస్ పార్టీ అనేక సార్లు చేసిన ఆరోపణ. 2014 ఎన్నికల సమయంలో మాట్లాడారంటే ఓ అర్థం వుంది. కానీ ప్రధాన మంత్రి హెూదా లో కూడా నరేంద్ర మోడీ మాట్లాడడాన్ని తెలంగాణ సమాజం మెచ్చలేదు. అయినా బిజేపి మీద తెలంగాణ ప్రజలు ఎంతో విశ్వాసంగా వున్నారు. ఈ బడ్జెట్ తో ఆ నమ్మకాన్ని కోల్పోయే అవకాశం స్వయంగా బిజేపి యే కల్పిస్తోందని చెప్పడంలో సందేహం లేదు. బడ్జెట్ లో బీహార్, ఏపిలకు ఇచ్చిన ప్రాధాన్యత లో కనీసం పది శాతం తెలంగాణకు ఇస్తే బాగుండని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ బిజేపి నేతలు ఏం చేస్తున్నారు?

## కనీసం పాలమూరు.. రంగారెడ్డిని పరిగణనలోకి తీసుకోలేదు.




అని సూటిగానే ప్రశ్నిస్తున్నారు. ఇదే అదునుగా కాంగ్రెస్ పార్టీ బిజేపి వైఖరిని తప్పు పట్టింది. తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం కూడా చేసింది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం మీద చూపిస్తున్న వివక్షను సభ ఖండించింది. మరి బిజేపి ఎలా స్పందిస్తుందనేది ఆసక్తి నెలకొన్నది. కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యంగా ప్రధాని మోడీని ఒప్పించి బిజేపి ఎంపిలు నిధులు తెస్తారా! లేదా? అన్నది వేచి చూడాలి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిఖార్సయిన వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

Scan QR to hear and read this news in our Netidhatri

Thuesday 25-7-2024 Pages :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 96 Rs 6.00




# Is It Possible To Work For 14 Hours A Day?



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- •Are they not considering Software engineers as employees?
- •Are they thinking them as machines?
- •It is not possible to work such a time even for a habituated work
- •IT companies already ignored the labour acts
- •They use to remove employees as they like
- •There is no security for IT jobs•Why ignoring the labour acts?
- •Above eight hours work is considered as overtime
- •Already IT companies make their employees to work 10 to 12 hours
- •It is injustice to increase working hours to 14 hours
- •Work pressure is abnormally increased
- •It is not good for the governments to give support to corporate companies
- •Don't play with lives of the youth •Don't spoil their lives
- •At early age IT employees are being suffered with problems

HYDERABAD,NETIDHATHRI:

Some decisions taken by the ruling parties resemble the boon of 'Bhasmasura'. Dur ing elections they use to inci te the feelings among the people. Unemployment prob lem is more in our country at the same time regional sentiments also remain in high. In general people use to look for favourable decisions from the rulers those benefits them financially. But the political leaders use to give impractical assurances durin g elections and come to pow er. After that real problems will starts for them to imple ment their assurances. In the course of time they will continue circus feats in order to overcome the problems in implementing them. Without thinking about the outcome, giving assurances causes for such problems. Now same thing has been facing by the Karnataka Congress gover nment. Before elections, party gave assurance to provide employment for locals in Private Sector. Without thinking about pros and corns simply it gave this assurance to the people and now not only it is facing problem but also creating new problem to private sector employees with its irresponsible statements. Government shall have an idea that software is totally different from other private businesses. IT companies working style is totally different to the other private sector companies. If it is pharmacy sector then there some meaning because benefits and loss are same from establishing such companies in a particular area. So then it is reliable for the government to give assurance to provide employment for the local people to rectify their loss. During elections one of the assurances given by Congress is to provide employment for local people in IT sector. It also prepared to introduce a bill regarding this. This action of the government created negative repercussions and turned into boomerang. When heard about the decision to be taken by the government it is learnt that so many IT companies thinking to leave Bangalore to some other cities. When this news spread, now government made another mistake by announcing that it is proper to rise the working hours in private companies to 14 hours. Now it is creating lot of flutter among the employees. Recently Infosys chief made the same announcement and caused to uproar among the IT sector employees. His comment caused serious discussion among the people throughout the country. The created plague by this statement came down only after striking it off saying it is as his individual opinion. Later people also forget about it. Now the Karnataka Government followed the same route of Infosys chief and caused to create trouble.

## Technical education changed the lives

Higher education, top positions in the companies have not causing any happy in the lives of present generation. Even a daily labour when he comes back to his home after finishing his work, sleeps peacefully without any anxiety. When come to software engineers till weak end every day they have to struggle with their office duties. Since the work from home started, their lives fell in lot of troubles. When we talk about software engineers in general our discussion concentrate on the high salary they are getting but never bother about the problems faced by them in their life. They have two weak end holidays but the companies making them to work that two days work in remaining five working days. Worldwide rules and regulations are being in force on working hours a day for either worker or an employee. Our country is not exception for it. In unorganised sector this time schedule is not appear but those workers also return back their home in the evening. When come to software engineers their working hours are horrible and their lives are not happy when compare to the workers in other sectors. They may not appear like a worker but they are doing hard work than an average worker in other fields. Companies are imposing on them to work 10 to 12 hours per day. In general in our country general working hours are eight hours. The State and Central Governments are implementing this time table only. With the advent of software these become ten hours. Youth also accepted because of two days weak end and plenty of salaries. We can say that the growth of software companies is directly proportional to the turn of youth towards it. Now it reached to a saturation point that number of companies became less compare to the number of youth seeking jobs in this sector. Ultimate result is the rise of unemployed and salaries gradually became lessen.

## Now the plight of 14 hours working

The rulers who always have to take the decisions in favour of people, it is not good on their part to come into improper conclusions. When compare to those who work physically the people who indulge in mental work can easily exhaust earlier. At the same time they will face lot of health problems. Without moving sitting for ten hours to work is the main problem. Even then companies increased another two hours work period. Then also software engineers have been working without raising any objections. The work from home is causing lot of mental problems for them. Only satisfaction they have is staying in home but more number of hours they have been working without having any idea of working hours. The pressure caused in profession not allowing them to spend some hours with their family members. While they were working in office they had some time to spend with their family which now they have lost that opportunity also. Till some period back companies did not pressurise their employees to come to office but now they have made compulsion to attend office for three days in a week. During the corona period most of the software engineers went to their native places. Now if it becomes compulsion for them to attend their offices. During this period their salaries are not increased. In these circumsta nces it becomes very difficult for them to come to Bangalore like cities where rents are raised to unbearable level. In these prevailing circumstances to pay all their salary for rent, now 14hours work time news causing them to fell in utter confusion. Such type of pressures may cause long term physical and mental health problems.

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

గురువారం 25-07-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 97 రూ॥ 6.00


## నిత్యం ప్రజాసేవ చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలి

### కేటీఆర్‌కు సీఎం రేవంత్ బర్త్‌డే విషెస్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవ చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలన్నారు. కేటీఆర్‌కు భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్‌కు కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.




# కేంద్ర బడ్జెట్‌పై భగుమన్న అసెంబ్లీ

## అసెంబ్లీలో తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం

### కేసీఆర్‌ను ఏకి పారేసిన సీఎం రేవంత్

### బీజేపీతో పదేళ్లు అంటకాగి అన్యాయం చేశారని విమర్శలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై తెలంగాణ శాసనసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, భారాస ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. అవగాహనా రాహిత్యంతో కేటీఆర్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు. కీలకమైన చర్చ జరుగుతున్నప్పుడు కేసీఆర్ ఎందుకు రాలేదని సీఎం ప్రశ్నించారు 'మాకు జవాబు చెప్పండి చాలు. మీకు కేసీఆర్ అవసరం లేదు' అని కేటీఆర్ వ్యాఖ్యానించడంతో సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తండ్రి పేరు చెప్పుకొని నేను మంత్రిని కాలేదు. కింది స్థాయి నుంచి ఎదిగి ముఖ్యమంత్రిని అయ్యా. కేటీఆర్‌ది మేనేజ్‌మెంట్ కోటా అనుకున్నా. అంతకంటే దారుణం అని అన్నారు. ఆ వెంటనే కేటీఆర్ స్పందిస్తూ 'రేవంత్ పేమెంట్ కోటాలో సీఎం అయ్యారని మేమూ అనొచ్చు' అని వ్యాఖ్యానించారు. దానికి రేవంత్ మళ్లీ కౌంటర్ ఇస్తూ 'పేమెంట్ కోటాలో సీఎంను కాలేదు. మొన్న భారాస నేతలు దిల్లీ వెళ్లి చీకట్లో మాట్లాడుకొని వచ్చారు' అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ స్పందిస్తూ 'మేనేజ్‌మెంట్ కోటాలో మంత్రి అయ్యానని సీఎం అనొచ్చా? సభా నాయకుడు అలా మాట్లాడొచ్చా?' అని ప్రశ్నించారు. ఆ తర్వాత మళ్లీ సీఎం రేవంత్ మాట్లాడుతూ కేసీఆర్‌పై విమర్శలు చేశారు. 'మాకేమీ అక్కర్లేదు.. మీ ప్రేమ చాలని చెప్పిన మనిషి కేసీఆర్. విద్యుత్‌పై రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక విధానమే లేదు. రూ.7లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లిపోయారు. భారాస పదేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసింది. గత ప్రభుత్వ పరిపాలనలో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. మీరేం చేశారో చూశాకే ప్రజలు తీర్పు ఇచ్చారు. భారాసకు అసెంబ్లీలో వచ్చిన మెజారిటీ లోక్‌సభ ఎన్నికల్లో రాలేదు. లోక్‌సభలో గుండుసున్నా దక్కినా తీరు మారకుంటే ఎలా? ఇప్పటికైనా రాష్ట్ర ప్రజల హక్కుల కోసం మాట్లాడాలని కోరుతున్నా' అని సీఎం అన్నారు. అనంతరం కేటీఆర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చర్చను సమర్థిస్తున్నట్లు తెలిపారు. 'విభజన సమయంలో తెలంగాణ హక్కుల కోసం ఎంతో పోరాడాం. మోదీ సర్కారుపై తెలంగాణ కోసం అనేక పోరాటాలు చేశాం. రాష్ట్ర హక్కులు ఎవరు హరించినా వారి మెడలు వంచుతాం. యాచిస్తే ఏమీ రాదు.. శాసించి సాధించుకోవాలి. దిల్లీ తత్వం ఇంతకాలానికి కాంగ్రెస్‌కు బోధపడింది. భాజపాకు వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మీకేం ఇబ్బంది కేంద్ర వివక్షను ఎండగట్టడంలో మేం సహకరిస్తాం. గతంలో కేంద్రం సాయం చేయకపోయినా ఎంతో అభివృద్ధి చేశాం. రేవంత్ రెడ్డి కష్టపడే ఈ స్థాయికి చేరుకున్నారు. చిన్నవయసులోనే సీఎం అయ్యారు. కేంద్రం తెచ్చిన అన్ని బిల్లులకూ మేం మద్దతివ్వలేదు. దళితుడు రాష్ట్రపతి, తెలుగు బిడ్డ ఉపరాష్ట్ర అభ్యర్థులుగా అయ్యే సమయంలో మద్దతిచ్చాం. కేసీఆర్‌ను కాదు.. ధైర్యముంటే మోదీని తిట్టండి. ఎన్నికలకు ఆరు నెలల ముందు రాజకీయాలు చేద్దాం. ఎన్నికల తర్వాత నాలుగున్నరేళ్లు ప్రజల గురించి ఆలోచిద్దాం. ఏం చేసినా బహిరంగంగానే చేశాం.. చీకటి ఒప్పందాలు మాకు అలవాటు లేదు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమీ ఇవ్వకుంటే మేమేం చేస్తాం అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తమకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ పవర్ సర్కిల్‌ను ప్రైవేటు వాళ్లకు ఇస్తున్నట్లు ఎక్కడా చెప్పలేదు. ఎవరో పత్రికల్లో రాసినదాన్ని పట్టుకుని సభలో మాట్లాడితే ఎలా? కేటీఆర్ సభతోపాటు రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. భారాస వాళ్లలా ఏది పడితే అది చేసేవాళ్లం కాదు. సింగరేణి అంశంపై చర్చించేందుకు మేం సిద్ధం అని భట్టి స్పష్టం చేశారు.తెలంగాణలో శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం సాగింది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరగడంపై జరిగని చర్చలో భాగంగా రేవంత్, కేటీఆర్ ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సభలో ఉండి సహచర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో మాట్లాడించడంపై కేటీఆర్ విమర్శించగా.. రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని.. ప్రభుత్వం చాలా స్పష్టతతో ఉందని.. బ్జడెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చకు అనుమతించాలని కోరామని.. సభకు లేట్‌గా వచ్చిన సభ్యుడు అసలు విషయం తెలుసుకోకపోతే ఎలా అన్నారు. నాలుగు కోట్ల తెలంగాన ప్రజల హక్కుల గురించి సభలో చర్చ జరుగుతున్నప్పుడు 25 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది.. పదేళ్లు సీఎం అని చెప్పుకునే ప్రతిపక్ష నేత ఎక్కడ దాక్కున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సభలో కనిపిస్తే ప్రధాని మోదీ ఏమనుకుంటారో అనే భయంతో కేసీఆర్ ఎక్కడో దాక్కున్నారంటే రేవంత్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష సభ్యులు వివాదాల జోలికి వెళ్లకుండా సబ్జెక్ట్‌పై మాట్లాడాలని సూచించారు. సభలో ముఖ్యమైన అంశంపై చర్చ జరుగుతున్నప్పుడు సభను కేటీఆర్ తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గాలివాటం మాటలను సభలో మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా ప్రతిపక్షం తమ పద్ధతిని మార్చుకోవాలని సూచించారు. ఢిల్లీ వెళ్లి చీకటి ఒప్పందాలు చేసుకున్నారని.. సభలో ఆ చీకటి ఒప్పందాల గురించి చెప్తారా.. లేదా బడ్జెట్‌పై ఇంకేమైనా వాళ్ల అభిప్రాయం చెబుతారో తెలుసుకోవడానికి చర్చను ప్రారంభించామన్నారు. ఇప్పటిరవకు కేటీఆర్ పేమెంట్‌కోటా అనుకున్నానని.. కానీ ఇప్పుడే ఆయన అబ్సెంట్ ల్యాండ్ లార్డ్ అని తేలిందన్నారు. మా నాన్న మాకు చదువు లేకపోయినా మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. తాము స్వయం కృషితో రాజకీయాల్లో ఎదిగామన్నారు. జడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా పనిచేశానని.. తాను తండ్రిని అడ్డుపెట్టుకుని మంత్రి అవ్వలేదన్నారు. అవతలి వారిని కించపర్చాలనే ఉద్దేశంతో అహంకారపూరితంగా మాట్లాడటం సరికాదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేంద్రంలోని మోదీ తీసుకున్న అన్ని నిర్ణయాలకు మద్దతు తెలిపారన్నారు. జిఎస్టీ, రైతు చట్టాలపై కేంద్రంలో బీజేపీకి కేసీఆర్ మద్దతు తెలిపారన్నారు. తెలంగాణను అప్పులలోకి నెట్టిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. మోదీతో పదేళ్లపాటు స్నేహం చేసిన కేసీఆర్.. ఇప్పుడు కాంగ్రెస్‌ను దోషిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ తెలంగాణ హక్కుల కోసం మాట్లాడితే ప్రజలు విశ్వసిస్తారని.. లేదంటే ప్రజలు బీఆర్ఎస్ నాయకులను క్షమించబోరన్నారు. ఎన్నో రకాల జబ్బులు ఉన్న వ్యక్తి.. నేను ఎంతో ఆరోగ్యంగా ఉన్నా.. తనకు పెళ్లికి పిల్ల కావాలని అడిగినట్లు బీఆర్ఎస్ తీరు ఉందన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి పాపాలు పొగొట్టుకోవడానికి తీర్థయాత్రలు చేసినట్లు బీఆర్ఎస్ పరిస్థితి ఉందన్నారు.



6 లో

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై తీర్మానం

- ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ
- కేంద్రం తీరు తదితర అంశాలపై వాడీవేడీగా సభలో చర్చ
- నీతి ఆయోగ్ భేటీని బహిష్కరిస్తున్నట్లు సిఎం ప్రకటన
- తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ వాకౌట్



## నేడు అసెంబ్లీలో బడ్జెట్ సమర్పణ

### బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి విక్రమార్క

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీలో ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు.

6 లో



## పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం

### సమస్యలపై చర్చించేలా అవకాశం : మంత్రి సీతక్క

**హైదరాబాద్,నేటిధాత్రి:**
పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం కని... స్తోందని, బీఆర్ఎస్ హయంలో శాసనసభలో...

12 లో



## సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తేలేదు.. లోక్‌సభలో కేంద్రం

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
సింగరేణిని ప్రవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో స్పష్టం చేసింది. ప్రశ్నోత్తరాల సందర్భంగా సింగరేణి ప్రైవేటీకరణపై పెద్దపల్లి ఎంపీ వంశీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. దేశంలో ఏ బొగ్గుగనినీ ప్రైవేటుపరం చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు. ప్రైవేటీకరణ చేయాలంటే 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర నిర్ణయమే కీలకని చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లోనే ఉందని వెల్లడించారు. ఒడిశాతో చర్చించి సింగరేణికి ఒక గనిని కేటాయించామని తెలిపారు. సింగరేణికి కేంద్రం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.



## నియామకాలు జరపాలి

### ఎంపీ వద్దిరాజు కేంద్ర న్యాయశాఖ మంత్రికి వినతిపత్రం సమర్పణ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర

12 లో




## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- కేంద్రం ఏమిచ్చింది....గాడిద గుడ్డు !
- నగరంలో కాంగ్రెస్ ఫ్లెక్సీల వార్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కేంద్ర బడ్జెట్-2024లో తెలంగాణ రాష్ట్రాని అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ

12 లో



## 'గోరటి'కి దాశరథి ప్రజా సాహిత్య పురస్కారం..

**హైదరాబాద్ సిటీ,నేటిధాత్రి:**
ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న దాశరథి ప్రజాసాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు.

12 లో

## కేసీఆర్ పోరాటం రామాయణమంత



- తెలంగాణ శాసించే స్థాయిలోనే ఉండాలి
- యాచిస్తే కేంద్రం పట్టించుకోదు
- అనేక సందర్భాల్లో కేంద్రంతో పోరాడం
- బడ్జెట్ విక్షపై జరిగిన చర్చలె కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కేంద్రంపై కేసీఆర్ ప్రభుత్వం చేసిన పోరాటం రాసుకుంటే రామాయణమంతా..

12 లో



12 లో

## ఢిల్లీలో దీక్షకు నేను సిద్ధమే

- కేసీఆర్ సిద్దమా అని ప్రశనించిన సిఎం రేవంత్
- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి దీక్ష చేస్తే మేం మద్దతిస్తాం : కేటీఆర్, హరీష్ రావుల ప్రశ్నకు సమాధానం

## ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ఎప్పుడు?



- ఆర్టీసీలో ఉద్యోగులపై పనిభారం మోపుతున్నారు
- మహాలక్ష్మి పథకంతో కార్మికుల పెరిగిన భారం
- ప్రశ్నోత్తరాల సమయంలో హరీష్ రావు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం ఎప్పుడు పూర్తి చేస్తారు ? అపాయింట్‌మెంట్ డేట్‌ని ఎప్పుడు ప్రకటిస్తారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో కృశ్చన్ అవర్‌లో ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీపై అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇచ్చిన సమాధానాలు ఒకరకంగా చెప్పాలంటే బాధ్యతా రహితంగా, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయన్నారు. జాప్యం జరగడానికి గల కారణాలు ఏంటీ?

12 లో

## మంత్రి పదవి కోసం పైరవీలు అక్కర్లేదు

- కావాలనుకుంటే సిఎంనే అవుతా
- రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర కామెంట్స్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మంత్రి పదవి కోసం పైరవీలు చేయలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. అయ్యేదుంటే ముఖ్యమంత్రి కావచ్చునని ఆయన పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీ లాబీలో మాజీ మంత్రులు, బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రశాంత్ రెడ్డి, మల్లారెడ్డి, గంగుల కమలకర్, పల్లా



6 లో

## రైల్వే కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

### కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు రైల్వే కేటాయింపులపై దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరించారు. యూపీఏ ప్రభుత్వంలో కేటాయింపుల కంటే పదింతలు పెంచామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వందశాతం రైల్వే



6 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
25-07-2024 గురువారం

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముస్తాబౌతున్న కోమరంభీం విగ్రహం



**కారేపల్లి, నేటిధాత్రి :**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవం 9-8-2024 న జరుగనున్నందున ముస్తాబవుతున్న కారేపల్లి పోలీసు స్టేషన్ ఏరియాలో ఉన్న కోమరంబీం.విగ్రహాన్ని శుభ్రం చేసి ముందస్తుగ ఉత్సవాలకు సన్నదంచేస్తున్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈసాల రాంబాబు ఈసంబాస్కర్ ఎదల్లపల్లి శ్రీనివాస్ అనువారు బాద్యాతగ పనులను చేస్తూ కోమరంబీం విగ్రహం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు శుభ్రం చేసి వచ్చే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు పనులను శరవేగంగా చేస్తూన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీ రామారావు పుట్టినరోజు సందర్భంగా శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీ రామారావు భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు అనుభవించాలని ఆయన పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజబిన్కర్ రాజన్న మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు మాజీ ఎంపిటిసి కోడి అంతయ్య పాక్స్ వైస్ చైర్మన్ వెంకట రమణారెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి పూస వెల్లి సరస్వతి మండల ప్రధాన కార్యదర్శి మదన్ మాజీ సర్పంచ్ శివ జ్యోతి ఏఎంసీ మాజీ డైరెక్టర్ రోజా కందుకూరి రామ గౌడ్ కార్యం జగత్ భానుమూర్తి తిరుపతి రమేష్ విజయ్ బుస లింగం ముత్యం రెడ్డి జగన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డా॥ ప్రత్యూష**

**గంగారం, నేటిధాత్రి :**
గత వారం పది రోజులుగా గంగారం మండలం లో వాన ముసురు వదలడం లేదు.వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తడిసి ముద్దవుతున్నారు. మరో మూడు రోజులు వాన ముసురు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో గంగారం మండల ప్రభుత్వ వైద్యులు డా"ప్రత్యూష అప్రమత్తమై%‌%.సీజన్ వ్యాధులను అరికట్టేందుకు రంగంలోకి దిగింది. వాన ముసురులో జాగ్రత్తగా ఉండకపోతే, వ్యాధుల బారిన పడక తప్పదని హెచ్చరిస్తూ బుధవారం రోజు గంగారం మండల కేంద్రంలోని బుర్కా వారి గుంపులో ఇంటిటీకి వెళ్లి అందరికి పరీక్షలు చేసి జ్వరాల బాధితులు రక్త నమూనలను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి ల్యాబ్ పంపించారు. దగ్గు జలుబు జ్వరాలు ఉన్న వారికి ఇంజెక్షన్ మందులు ఇచ్చారు ఈ సందర్భంగా డా'ప్రత్యూష మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఇళ్ల పరిసరాల్లో వాన, మురుగు నీటి నిల్వలు పెరుగుతున్నాయి..ఈగలు, దోమలు భారీగా వృద్ధి చెందుతుయి..ఇప్పటికే వాతావరణ మార్పులతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరాలు విజృంభిస్తున్నాయి..వరద, మురుగు నీటి నిల్వల కారణంగా డయేరియా, జిగట విరేచనాలు, కామెర్లు, గ్యాస్ట్రోఎంటరైటిస్, మలేరియా, డెంగీ, గున్యా, మెదడు వాపు తదితర వ్యాధుల ముప్పు పొంచి ఉంటుదని దోమలు వృద్ధి చెందకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టలని చెప్తూ తానే స్వయంగా ఇల్లుఇల్లు తిరుగుతూ డ్రమ్ములో నిల్వ ఉన్న నీటి పడేశారు వర్షాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వర్షాకాలంలో ప్రధానంగా తాగునీరు కలుషితమయ్యే అవకాశాలెక్కువ. ప్రజలు సాధ్యమైనంత వరకూ వేడిచేసి చల్లార్చిన నీటినే తాగాలి. ముఖ్యంగా శరీరంపై గాయాలకు వరదనీరు తాకితే.. వెంటనే సబ్బుతో శుభ్రపర్చి, చికిత్స అందించాలి. చేతులను తరచూ శుభ్రంగా కడుక్కోవాలి. విద్యుత్ తీగలు, ఉపకరణాలను పక్కకు జరపాల్సి వచ్చినప్పుడు.. ముందుగా విద్యుత్ సరఫరా నిలిపివేయాలి.ఇళ్లలో పగుళ్లు, నీరు కారడం వంటివి కనిపిస్తే అప్రమత్తమవ్వాలి. ఇళ్లలో పాత సామాన్లు, నీళ్ల డ్రమ్ములు, వాడిపడేసిన టైర్లు, కూలర్లు..తదితరాల్లో, పరిసరాల్లో నీరు నిలిచి ఉండకుండా జాగ్రత్తపడాలి. నిల్వ నీటిపై తరచూ దోమల మందు పిచికారీ చేయాలి. ఇళ్లలో దోమతెరలు, దోమల సంహారిణులు వాడాలి. మాస్కు ధరించడంతో క పాటు కాలానుగుణ వ్యాధుల నుంచి సైతం రక్షణ పొందవచ్చు. వాతావరణం చల్లబడడంతో బ్యాక్టీరియా, వైరస్‌లు విజృంభించడానికి అనుకూల కాలమిది. జలుబు, దగ్గు, గొంతునొప్పి, నిమోనియా, డెంగీ, డయేరియా, టైఫాయిడ్ తదితర సమస్యలు వస్తాయని ముఖ్యంగా పిల్లల్లో వీటి తీవ్రత అధికంగా ఉంటుంది. తాగునీటి పైపులైన్లు పగిలి, మురుగు



నీటితో కలిసే అవకాశాలెక్కువగా ఇలాంటప్పుడు మలం, రసాయనాలు, బ్యాక్టీరియా, వైరస్‌లు తాగు నీటిలోకి చేరిపోతాయి. ఫలితంగా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని అవసరముంటే తప్ప బయటకు వెళ్లొద్దు..వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆహారం వేడిగా ఉన్నప్పుడే తీసుకుంటే మంచిది..జ్వరం, జలుబు, దగ్గు సమస్యలు మూడు రోజులైనా తగ్గకపోతె నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రి రావాలని గత వారం రోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నందున ఆహారం, నీరు కలుషితం కాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలలో లభించే తినుబండారాలు, పానిపూరి, వంటి వాటిని తింటే రోగాల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు సరైన ఆహారం, మంచినీరు తీసుకోవడం ద్వారా ప్రజలు ఈ వ్యాధుల నుంచి సురక్షితంగా బయటపడొచ్చని వేడివేడి ఆహారం తీసుకోవాలని.ప్రజలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం రమాదేవి. ఆశ వర్కర్స్,నాగమణి రజిత. గ్రామస్తులు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చిట్యాల, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, శాసన సభ్యులు కేటీఆర్ జన్మదిన వేడుకలను చిట్యాల మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు,ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పాల్గొని మాట్లాడుతూ యువనాయకుడు తెలంగాణ రాష్ట్రమును పదిహేళ్ల పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనుడు అని అన్నారు. ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ముందు ముందు భవిష్యత్తులో రాష్టంని అభివృద్ధి పదంలో సాగించాలని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు నవీన్, మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్, అల్లం రవీందర్, టౌన్ పార్టీ, యూత్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, మాసు రమేష్,పార్టీ జిల్లా, మండల నాయకులు పిట్ట సురేష్, పాండ్రాల వీరాస్వామి,రమణచారి, పెరుమండ్ల రవి,కోడెల రాయమల్లు,జెట్టి కుమార్, అశోక్ రెడ్డి, మహేందర్, భైరం భద్రయ్య,నోముల నాగరాజు,జంబూల తిరుపతి,శివాజీ,కొడారి రవి, లడ్డు రాజు,పుల్ల సుమన్, కనకం తిరుపతి, మర్రి నరేష్, నందకుమార్,నరేష్, కట్కూరి రాజేందర్, మొలుగురి రాకేష్, దాసరపు సృజన్,ఆరెపల్లి సమ్మయ్య, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కుల దైవం మడేలయ్యకు మొక్కులు చెల్లించిన రజకులు

**శ్రీరాంపూర్, (మంచిర్యాల), నేటిధాత్రి:**
నస్పూర్ మున్సిపల్ పరిధి శ్రీరాంపూర్ కాలనీ అరుణక్క నగర్ లోని మడేలయ్య ఆలయం వద్ద రజక కులస్తులు వారి కుల దైవం మడేలయ్యకు అత్యంత భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం రజక సంఘం మండల అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్, కార్యదర్శి పుట్టపాక తిరుపతి మాట్లాడుతూ మా కులస్తులందరికీ దైవ సమానమైన మడేలయ్యకు కుటుంబ సభ్యులతో కలిసి భక్తితో మొక్కులు సమర్పించడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. ఏడాదికి ఒకసారి కుల దైవాన్ని కొలిచే ఈ వేడుకలో దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మా దైవాన్ని వేడుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పున్న బక్కయ్య, కార్యదర్శి అన్నారం మహేష్, సారయ్య, రాజయ్య, దుర్గయ్య, చందు, బక్కయ్య, ముత్తయ్య, తిరుపతి, శంకర్, రాజేష్, మొండి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వేములవాడ (రురల్), నేటిధాత్రి :**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అచ్చన్న పల్లి గ్రామానికి చెందిన మాదాసు దేవయ్య మంజుల దంపతుల కుమారుడు విజయ్ మస్కట్ దేశంలో ఆర్థిక ఇబ్బందులతో చనిపోవడం జరిగినది ఈరోజు ఇంటికి వెళ్లి వారికి కొంత ఆర్థిక సహాయం చేసి వారిని పరామర్శించి రావడం జరిగింది ఈ కార్యక్రమంల అచ్చన్న పల్లి మాజి గ్రామ సర్పంచ్ దేవరాజు బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మధు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, యూత్ విభాగం అధ్యక్షుడు వంగ ప్రవీణ్ యూత్ విభాగం నాయకులు పసుల అంజి ,వంగ పరశురాములు, పొన్నం మహేష్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

## గ్రీన్ భద్రాద్రి నూతన అధ్యక్షులుగా ఉమా శంకర్ నాయుడు ఎన్నిక

**భద్రాచలం, నేటిధాత్రి :**
గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ ఏగి సూర్యనారాయణ స్వగృహమునందు గ్రీన్ భద్రాద్రి సర్వసభ్య సమావేశం చేపట్టబడినది. ఈ కార్యక్రమంలో 2024 - 25 సంవత్సరానికి నూతన కమిటీ నియామకం జరిగినది. నూతన అధ్యక్షులుగా అంకి శెట్టి ఉమా శంకర్ నాయుడు, ప్రధాన కార్యదర్శిగా పామ రాజు తిరుమలరావు, కోశాధికారిగా లకావత్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఆర్ రామకృష్ణారెడ్డి, మహిళా కార్యదర్శిగా పూసం రవి కుమారి తదితరులను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగినది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి పేరు ప్రతిష్టలు పెంచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని మొక్కలు అధిక శాతం లో



నాటి పచ్చదనానికి కృషి చేయాలని నూతన కమిటీకి సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీరంగం సంపత్, కోశాధికారి విష్ణుమోలకల సుబ్రహ్మణ్యం, లైన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వరరావు గ్రీన్ భద్రాద్రి ఫౌండర్ చైర్మన్ బొలిశెట్టి రంగారావు, జి. రాజారెడ్డి, కె. అబ్రహం, సోమరౌతు శ్రీనివాసరావు, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు ఏగి సూర్యనారాయణ, మాజీ అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జున రావు, పచ్చి నీలం ముని కేశవ్, కట్ట నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ కే. తారక రామారావు బర్త్డే వేడుకలు

**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బాసర పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కె తారక రామారావు ప్రజలు మెచ్చిన నాయకుడు ఐటీ రంగాన్ని ప్రగతిపథంలో నడిపించిన లీడర్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం పురస్కరించుకొని బుధవారం రోజు గణపురం మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భైరగాని కుమారస్వామి పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మేకల రజిత పేరాల దేవేందర్ రావు కట్ల శంకరయ్య ఈడబోయిన సంతోష్ బోట్ల స్వామి మామిడి రమేష్ రాంనర్సింహారావు మద్దెల అశోక్ రమణచారి పుట్ట వెంకన్న శ్రీకాంత్ వాజిత్ సాయిరాం గౌతమ్ హాఫీజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
పేదల పెన్నిధిగా..ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుని.. తండ్రికి తగ్గ తనయుడిగా ఆపదొస్తే అండగా ఉండే కేటీఆర్ జన్మదిన వేడుకలు మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ బుధవారం మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీజడ్పిటిసి జోరుక సదయ్య, మాజీ సర్పంచులు చదువు అన్నా రెడ్డి రవీందర్ రావు ప్రభాకర్ రెడ్డి కేక్ కట్ చేసి, సీట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన కల్వకుంట్ల రామారావు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, అభివృద్ధి అంటేనే



కల్వకుంట్ల రామారావు గుర్తుకు వచ్చేలా.. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ఎవరినైనా ఆప్యాయంగా పలకరించే సున్నితమైన మనసు కలిగిన కల్వకుంట్ల రామారావు ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలతో..నిండు నూరేళ్ళు..ఆయురారోగ్యాలతో..అష్టైశ్వర్యాలతో..మరింత ఉన్నతమైన స్థానంలో ఉండి ప్రజలకు మరిన్ని సేవలు చేసే యోగ్యం కల్పించాలని ఆ దేవున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవునూరి కుమార్ స్వామి నేర్పాటి శ్రీనివాసు బొల్లేని రవికుమార్ కత్తి రాజు పడిదలబాపురావు శనిగరపు శ్రీనివాస్ లడెరాజు రామస్వామి జెన్నీ రాజు శ్రీను మహేష్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపాలిటీకి రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలి

**సీపీఎం డిమాండ్.**


**చేర్యాల, నేటిధాత్రి :**
తాండవం చేస్తున్న అవేమి పట్టించుకోకుండా,రెగ్యులర్ కమిషనర్ ను నియమించకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నరని సీపీఎం చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు విమర్శించారు.
సీపీఎం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ముస్త్యాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ, చేర్యాల పట్టణంలో అనేక వార్డుల లో చెత్తాచెదారంతో మురికి కాలువల సరిగా తీయకపోవడంతో దోమల బెడద విపరీతంగా పెరిగిపోయి సామాన్య ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారని వీరిని పట్టించుకోని సమస్యలు తీర్చాల్సిన కమిషనర్ వారానికి ఒకసారి వచ్చి చుట్టపు చూపుగా వచ్చి కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారని కనీసం మురికి కాలువల చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి కూడా పట్టణంలో లేదని ఆరోపించారు,కొంతమంది కౌన్సిలర్లు తమ తమ వార్డులలో తమ చెత్త కంకర చెత్తను మోరీలలో వేస్తూ పాత బస్టాండ్ వద్ద ఉన్న మోరీలలో వేస్తూ జనాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని చిన్న చిన్న చిరుజల్లులకే అంగడి బజార్ మొత్తం గుంతల మయంగా మారుతుందని స్కూలుకు కాలేజీకి వెళ్లే విద్యార్థులు ఆ రోడ్డు వెంబడి నడవాలంటే భయపడుతున్నారని వారు అన్నారు, కొన్ని వార్డులలో చెత్తా చెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుందని ఈ సమస్యను పరిష్కరించాల్సిన మున్సిపల్ అధికారులు ఎవరూ కూడా అందుబాటులో లేకుండా ఉన్న కొద్దో గొప్పో సిబ్బంది పట్టించుకోకపోవడంతో సమస్యలకు నిలయంగా చేరి పట్టణం మొత్తం సమస్యల తో నిండిపోయిందని వారు ఆరోపణ చేశారు,వెంటనే పట్టణం లో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ



ఆధ్వర్యంలో త్వరలోనే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు, ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్,పట్టణ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, బోయిని,మల్లేశం రాళ్ల బండి భాస్కర్, ఆముదాల నర్సిరెడ్డి, రాళ్లబండి చందు,కాటం రాములు, రంజిత్ రెడ్డి,ఎండినూర్బి, భామండ్లపల్లి రమ,యడారం బ్రమ్మయ్య, బియ్య సిద్ధులు, ఎస్ డి ఇబ్రహీం, ఎండి అస్గర్, తోడంగల రామచంద్రం, బొంగోని భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు అలసత్వం వీడాలి

**కొత్తగూడ, నేటిధాత్రి :**
భారత దేశ మూలవాసులుగా పిలవబడే ఆదివాసులను 75 ఏళ్ల స్వాతంత్ర భారాతావనిలో అభివృద్ధి చేయడం లో కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వ ధోరణితో నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ "తీవ్రంగా విమర్శిస్తుంది బుధవారం రోజు కొత్తగూడ మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో అలెం జంపయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పాల్గొని మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఆవాసాలు ఏర్పాటు చేసుకొని దుర్భర జీవితాలను గడుపుతున్న ఆదివాసీలను ఓటుబ్యాంక్‌గా మాత్రమే వినియోగించుకుంటూ వారి యోగ క్షేమాలను పట్టించుకోకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను ఏ రంగం లోను అభివృద్ధి చేయకుండా కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తూ అడవిబిడ్డలకు విద్యా,వైద్యం అందాలంటే ఆదివాసీ ప్రజలు రోడ్ల సదుపాయం కల్పన లేనందున కాలీ దారుల్లో వాగులు వంకలు దాటి పోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి దాపూరించడం సిగ్గుచేటని ఈ ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల ఇంత దాటుమమైన రీతిలో వ్యవహరించడం అమానవీయమని భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు ఉండబడిన షెడ్యూల్ ప్రాంత హక్కులను,చట్టాల అమలు చేయాల్సిన ప్రభుత్వాలు నిసిగ్గుగా కళ్ళు మూసుకొని చట్టాలు ఉల్లం గన చేసే దోపిడీ దారులకు వంత పాడుతున్నాయని ఆదివాసీ సమాజం ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టే దిశగా తమ కోసం , విద్యా,వైద్యం, రోడ్లు,వ్యవసాయ,అభివృద్ధికి దగ్గర కావడం కోసం ప్రభుత్వల పై పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు సమావేశం లో సిద్దబోయిన ఉపేందర్,పులసం మునేష్,పినబోయిన యాకయ్య, వజ్జ శ్రవణ్,లు పాల్గొన్నారు.




# వరి పొలాల్లో వలస కూలీలు..

- ఊపందుకున్న వరి నాట్లు
- ఏతలకు అడ్వాన్స్ చెల్లించి మరి బుకింగ్ చేస్తున్నా రైతన్నలు

**వేములవాడ (రూరల్), నేటిధాత్రి :**
వేములవాడ రూరల్ ప్రాంతాల్లో రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతన్నలు పొలంబాట పట్టారు వర్షాభావ పరిస్థితులతో ఆందోళన చెందుతున్న అన్నదాతలు భూగర్భజలా లపై ఆధారపడి జిల్లాలో వరి సాగుపై ఆశలు పెం చుకున్నారు. విస్తీర్ణం పెరగడంతో కూలీల కొరత ఏర్పడి ఇబ్బందులు పడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలే రైతులకు ఆధారంగా మారుతున్నారు. దాదాపు నెల రోజులకు పైగా కాలం గడిచిపోయినా గ్రామాల్లో గట్టి వర్షాలు కురవనే లేదు. లోటు వర్షపాతమే కొనసాగుతోంది. గ్రామాల్లో కొంత ఆలస్యంగా నాట్లు మొదలైన వేములవాడ రూరల్ లో ఇప్పటి వరకు 10 వేల ఎకరాల్లో నాట్లు వేశారు. నారుమడులు సిద్ధంగా ఉన్నా కూలీల కొరతతో రైతులు కూలీలా కోసం అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్న కూలీల కొరతతో ఇబ్బందులు పడుతున్నా రైతన్నలు

**ఇతర రాష్ట్రాల నుంచి కూలీలు..**





రెండు సంవత్సరాలుగా వానాకాలం, యాసంగి సీజన్ల సమయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా.వేములవాడ రురల్ లోని పలు గ్రామాలకు ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధిని వెతుక్కుంటూ వరినాట్లకు కూలీలు వలస వస్తున్నారు. వేములవాడ మండలం తో పాటు పలు మండలాల్లో వలస కూలీలు వరినాట్లు వేస్తున్నారు. రైతులు పత్తిసాగును తగ్గించి వరిసాగును పెంచుకున్నారు. దీంతో కూలీల కొరత ఏర్పడింది. ఇక్కడి మధ్యవర్తులు కొందరు బీహర్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలకు ఎకరానికి రూ .4500 నుంచి 6500 వరకు వలస కూలీలకు చెల్లిస్తున్నారు. స్థానికంగా ఉండే కూలీలకు కూడా డి మాండ్ ఏర్పడింది. రైతులు మాత్రం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూలీలతో నాట్లలో వేగం పెరిగిందని చెప్పుకుంటున్నారు.

**- మారపేల్లి కరుణాకర్ రెడ్డి, వలస కూలీల ఆసామి ఎదురుగట్ల**



వేగంగా నాట్లు పూర్తి చేసేందుకే ప్రతి సీజన్‌లో రైతులంతా ఒకేసారి నాట్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటారు. దీంతో కూలీలు దొరక్క ఇబ్బందులు పడుతుంటారు. స్థానిక మహిళా కూలీలు అందక నార్లు ముదిరి దిగుబడిపై ప్రభావం పడుతుంది. రైతులకు నష్టం జరుగుతుంది. ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చిన కూలీలతో అదును దాటక ముందే నాట్లు పూర్తవుతున్నాయి. నేను మహారాష్ట్ర నుంచి 30 మంది కూలీలను తీసుకు వచ్చి నాట్లు వేయిస్తున్నా.

# బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై తీర్మానం



- ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ
- కేంద్రం తీరు తదితర అంశాలపై వాడీవేడీగా సభలో చర్చ
- నీతి ఆయోగ్ భేటీని బహిష్కరిస్తున్నట్లు సిఎం ప్రకటన
- తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ వాకౌట్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించిన అసెంబ్లీ కేందరం తీరును నిరసిస్తూ ..ఏకగ్రీవంగా తీర్మానానికి బుధవారం తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. బీజేపీ మినహా అన్ని పార్టీలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను తెలిపాయి. బీజేపీ మాత్రమే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించింది. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, తెలంగాణపట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని తీర్మానంలో పేర్కొన్నారు. బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని శాసనసభ కోరింది. ఎన్నోమార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామని సిఎం అన్నారు. రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢిల్లీలో దీక్ష చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు చేసిన డిమాండ్‌పై కూడా రేవంత్ స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేయడానికి సిద్ధమని ప్రకటిస్తామన్నారు. విపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసం కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరు తేదీ నిర్ణయించండి.. మేము దీక్షకు సిద్ధమని ప్రకటించారు. ప్రధానిని ఎన్నో అడిగాం.. ఒక్కటీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క అసంతృప్తి వ్యక్తం చేశారు. మా ప్రతిపాదనలు కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. తెలంగాణ దేశంలో భాగం కాదా? ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవ హరించిం దన్నారు. కేంద్రం తీరుతో రాష్ట్రాలన్నీ ఆలోచ నలో పడ్డాయి. తెలంగాణను కేంద్రం గాలికి వదిలేసిం దన్నారు.

ఈ క్రమంలో నిరసనలో భాగంగా నెల 27న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం ద్వారా తొలి నిరసన తెలియ చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందరం ఏకతాటిపై ఉంటే కేంద్రం మెడలు వంచి నిధులు సాధించుకోవటం పెద్ద కష్టం కాదన్నారు. రాష్ట్రాలకు న్యాయంగా దకాల్సిన వాటా దక్కడంలేదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆఖరు నిముషం వరకు ప్రయత్నం చేశాం. తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం అని అసెంబ్లీలో ప్రకటించారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని ఇతర సీఎంలు కూడా బరిష్కరించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ , కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌వీందర్ సింగ్ సుఖు నీతి ఆయోగ్ మీటింగ్‌కు హాజరు కావడం లేదు. తమ పార్టీ ముఖ్యమంత్రులు ముగ్గురు ఈ సమావేశానికి హాజరు కారని కాంగ్రెస్ ఢిల్లీలో ప్రకటించింది. బడ్జెట్‌లో కేంద్రం చూపిన వైఖరిపై బెంగాల్, కేరళ ముఖ్యమంత్రులు ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. వారు నీతి ఆయోగ్ సమావేశానికి గైర్హాజర్ అయ్యే విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. అంతకుముందు రాష్ట్ర ప్రయోజనాలకోసం అందరం కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజకీయాలు పక్కన పెట్టి అందరం కలిసి కేంద్రంతో పోరాటం చేద్దామన్నారు. తామను ప్రవేశపెట్టిన చర్చకు ప్రతిపక్షాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగినందుకే తమకు బాధగా ఉందని చెప్పారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని, మూసీ ప్రక్షాళనకు నిధులు కావాలని అడిగామని అన్నారు. తాము పెట్టిన చర్చకు విపక్షాల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో మండలిలో ఫోలోర్ లీడర్ గా పనిచేశారని, మాజీ మంత్రి కేటీఆర్ సీఎం పై మాట్లాడిన తీరు బాగాలేదని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి బీజేపీ సభ్యులు మద్దతు ఇవ్వాలని కోరారు.

# రైల్వే కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట


### కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు రైల్వే కేటాయింపులపై దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరించారు. యూపీఏ ప్రభుత్వంలో కేటాయింపుల కంటే పదింతలు పెంచామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వందశాతం రైల్వే లైన్ల విద్యుద్దీకరణ జరిగిందన్నారు. రాష్ట్రంలో రూ.73,743 కోట్లతో రైల్వే ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అమృత్ పథకం కింద 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. అమరావతి రైల్వే ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి. అమరావతిని అనుసంధానిస్తూ 56 కి.మీ మేర రూ.2,047 కోట్లతో ప్రాజెక్టు రూపొందించాం. రైల్వే పనులపై డీపీఆర్‌ను నీతి ఆయోగ్ ఆమోదించింది. మరిన్ని అనుమతుల కోసం కొంత సమయం పట్టే అవకాశముంది. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నాం. భూమి కేటాయించాలని అధికారులను ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారని కేంద్ర మంత్రి తెలిపారు. 'తెలంగాణలో రైల్వే లైన్లు వంద శాతం విద్యుద్దీకరణ జరిగాయి. రాష్ట్రంలో రూ.32,946 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. అమృత్ పథకం కింద 40 రైల్వే స్టేషన్లు పూర్తిగా అభివృద్ధి జరిగాయని కేంద్ర మంత్రి వివరించారు.సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కోసం గతంలో కేటాయించిన భూమికి బ్యాక్ వాటర్ సమస్య ఉందని, రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించిన తర్వాత నిర్మాణం ప్రారంభిస్తామని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. విజయవాడ ఏరుపాలెం నుంచి అమరావతికి కృష్ణనది మీదుగా రూ.2,047కోట్లతో 56కి.మీ. మేర రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. అమరావతి రైల్వే లైన్ కోసం నీతి అయోగ్ అనుమతి ఇచ్చిందని, ప్రాజెక్టు పూర్తి కావడానికి కొంత సమయం పడుతుందని ఆయన తెలిపారు. విజయవాడ నుంచి ముంబైకు వందే భారత్ సాధ్యం కాదని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. తెలంగాణలో గడిచిన 10ఏళ్లలో 437 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణం జరిగిందన్నారు. దేశంలో రూ.1.9లక్షల కోట్లతో రైల్వే సేఫ్టీ కోసం కేటాయింపులు చేసినట్లు ఆయన వెల్లడించారు. రైల్వే ప్రమాదాలు యూపీఏ హయాంతో పోలిస్తే తమ ప్రభుత్వంలో 60శాతం తగ్గాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పుకొచ్చారు.

# తెలంగాణ బీజేపీ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి !

**డెస్క్,నేటిధాత్రి:**
నిస్సిగ్గుగా..నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిన వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్దికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎలా ఉన్నా తెలంగాణకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారు. కీలకమైన రంగాలు వేటికీ ఘనమైన కేటాయింపులు జరపలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద కేటాయింపులు సరిగా లేదు. పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ఏ చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా– అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడలేదు. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకం యజమానులకు ఉపయోగపడుతుంది తప్ప ఉద్యోగార్థులకు పెద్దగా మేలు చేసేది కాదు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు సరే ..శిక్షణానంతరం ఉద్యోగాల మాటేమిటి? అన్న ప్రశ్నకు ఈ బడ్జెట్‌లో సమాధానం లేదు. ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మంత్రి మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ వలె డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. ఎరువుల రాయితీని మరింత తగ్గించి, రైతులకు ద్రోహం చేసింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్నరైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఎరువుల సబ్సిడీలో రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.7082 కోట్లు కోత పెట్టారు. పాలమూరు–రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడలేదు. ఓ పక్క ఎపికి రూ.15 వేల కోట్ల నిధులతో పాటు రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్రం, కానీ, తెలంగాణకు మాత్రం హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి అత్తెసరు నిధులు మినహా మరెక్కడా తెలంగాణకు నిధుల ప్రస్తావన తీసుకురాలేదు. అయితే, హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించి తెలంగాణ పరిధి 150 కిలో మీటర్లు మాత్రమేనని దీనివల్ల పెద్దగా ఒనగూరే ప్రయోజనం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం.



గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపుతుండడం, ఈబడ్జెట్ లో కూడా తెలంగాణకు మళ్లీ భంగపాటే ఎదురుకావడంతో సిఎం రేవంత్, మంత్రులు, దీనిపై అసెంబ్లీలో చర్చించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేంద్ర బడ్జెట్‌లో ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరు
మాత్రం ప్రస్తావించలేదు. బిజెపి మిత్రపక్ష పార్టీలైనా జేడీయూ, టిడిపి పాలిత రాష్ట్రాలైన బీహార్, ఎపిలకే ప్రధాని మోడీ అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందజేయనుండగా రాబోయే సంవత్సరాల్లో మరింత ఆర్థిక సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీంతోపాటు పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తమవంతు కృషి చేస్తామని కేంద్రం హామి ఇవ్వడం విశేషం. రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఎపిలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించడంతో పాటు విశాఖపట్నం టు చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు తోడ్పాటు, కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌కు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఆర్థిక ప్రగతికి దోహదం చేసే పారిశ్రామిక కారిడార్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం సూచించింది. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇదే కోటాలో నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్‌టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేకపోగా, ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి అదనపు నిధుల అంశంతో పాటు తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. ఈ విషయంలో బిజెపి ఎంపిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటాలి.

# నేడు అసెంబ్లీలో బడ్జెట్ సమర్పణ

### బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి విక్రమార్క



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీలో ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. బుధవారం బడ్జెట్ అన్యాయాలపై చర్చించిన అనంతరం శాసనసభ నేటికి వాయిదా పడింది. మధ్యాహ్నం సభ తిరిగి ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. తర్వాత బడ్జెట్‌పై చర్చ జరగనుంది. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి బడ్జెట్‌పై చర్చకు సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.కాగా, శాసనసభలో బుధవారం తెంగాణకు అన్యాయం' అనే తీర్మానంపై చర్చ జరిగింది. అన్ని పార్టీల నేతలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. బీఆర్ఎస్ తరపున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో మాట్లాడారు. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.

# మంత్రి పదవి కోసం పైరవీలు అక్కర్లేదు

- కావాలనుకుంటే సిఎంనే అవుతా
- రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర కామెంట్స్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మంత్రి పదవి కోసం పైరవీలు చేయలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. అయ్యేదుంటే ముఖ్యమంత్రి కావచ్చునని ఆయన పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీ లాబీలో మాజీ మంత్రులు, బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రశాంత్ రెడ్డీ, మల్లారెడ్డి, గంగుల కమలకర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో రాజగోపాల్‌రెడ్డి సంభాషించారు. ఈ సందర్భంగా వారి మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. ఆ క్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గేమ్ ఇప్పుడు స్టార్ట్ అయిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఒకరు జైలుకు వెళ్లే వారి జాబితాలో తొలి స్థానంలో ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి లాంటి వారిని తాము కొనుగోలు చేయలేమన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్... రూ. 20, రూ. 30 కోట్లు ఇచ్చి రేటు ఎక్కువ పెట్టి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారని రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. కానీ తాము మాత్రం రూ.5, రూ. 10 కోట్లకు మాత్రమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడుగుతున్నామని చెప్పారు. అందుకే ఇంకా 26 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లోకి రాలేదని స్పష్టం చేశారు. ఇక గతంలో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో రూ.300 కోట్లు ఖర్చు చేసి బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. మహాభారతంలో కర్ణుడిని ఓడించినట్లు తనను ఆ ఉప ఎన్నికల్లో ఓడించారన్నారు. అయితే మునుగోడు ఉప ఎన్నికల ఎఫెక్ట్ బీఆర్ఎస్‌పై తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ పడిందన్నారు. అందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారాన్ని కోల్పోయారని ఆయన సోదాహరణగా వివరించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు బీఆర్ఎస్ బృందం.. ఎప్పుడంటే?



**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించేందుకు గురువారం రోజున బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం వెళ్లనుంది. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే వారంతా బయలుదేరనున్నారు. అసెంబ్లీ నుంచి భారీ ర్యాలీగా ప్రత్యేక బస్సుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లనున్నారు. కాళేశ్వరం చేరుకుని మొదటగా రిజర్వాయర్ సందర్శిస్తారు. అనంతరం గురువారం రాత్రి రామగుండంలో బీఆర్ఎస్ బృందం బస చేయనుంది. ఎల్లుండి 10గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్, 11గంటలకు మేడిగడ్డ బ్యారేజీ సందర్శిస్తారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఈ పర్యటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కాళేశ్వరంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని గులాబీ శ్రేణులు మండిపడుతున్నారు. ప్రాజెక్టు పగుళ్లు, ఇసుకలో కూరుకుపోతోందంటూ చేసే ప్రచారాలు మానుకోవాలని హితవు పలుకుతున్నారు. మేడిగడ్డ ప్రాజెక్టును బీఆర్ఎస్ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సోమవారం రోజున సందర్శించారు. పదిలక్షల క్యూసెక్కుల నీళ్లు తట్టుకుని మేడిగడ్డ నిలబడినట్లు ఆయన చెప్పుకొచ్చారు. దీనిపై తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆధ్వర్యంలోనూ బృందం పర్యటనకు వెళ్లనుండడంతో రాజకీయంగా ఆసక్తి వాతావరణం నెలకొంది.

# రాష్ట్రంలో మరో రెండు రోజుల వర్షాలు..

### పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
తెలంగాణలో గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు.. మరికొన్ని జిల్లాల్లో ముసురు కురుస్తోంది. ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. జలాశయాలు నిండు కుండగా మారాయి. అయితే ఇప్పట్లో వర్షాలు తగ్గేలా కనిపించటం లేదు. మరో రెండ్రోజులు పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తాజాగా హెచ్చరించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని చెప్పారు. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆసిఫాబాద్,మంచిర్యాల,జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్–భూపాలపల్లి, హనుమకొండ, ములుగు,కామారెడ్డి,సంగారెడ్డి, రాజన్న–సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు కుమ్రంభీం–ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30– 40 కి.మీ వేగంతో కూడిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగామ,కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీచేశారు. భారీ ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని..జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరం అయితేనే బయటకు వెళ్లాలని.. చెట్ల కిందకు వెళ్లరాదని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్‌లో జూన్ 1 నుంచి బుధవారం వరకు రాష్ట్రంలో 238.9 మి.మీ వర్షపాతం నమోదైంది.

# ఆదాయం పెరిగినా అభివృద్ధి శూన్యం

### బడ్జెట్ కేటాయింపుల తీరుపై సర్వత్రా విమర్శలు




**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో పెరుగుదల 14.5 శాతం మేర ఉండగా, వ్యయంలో పెరుగుదల 5.94 శాతం మాత్రమే! పెరిగిన ఆదాయాన్ని ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఉపయోగిస్తే–యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కానీ, ఈ బడ్జెట్లో ఆ మొత్తాన్ని జిడిపిలో ఆర్థికలోటు తగ్గించే అంకెల విన్యాసం వైపు మళ్లించారు. ఇది కార్పొరేట్లను,అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడిదారులను సంతృప్తపరిచే చర్యే తప్ప– దేశ ప్రజలకు దోహదపడేది కాదు. ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు జరిపే నిధుల కేటాయింపు బిజెపి హయాంలో అంతకంతకు కుదించుకుపోతోంది. 2022 బ్జడెట్‌తో పోలిస్తే ఈసారి ఏకంగా రూ.40 వేల కోట్లకు ఎగనామం పెట్టేశారు! ప్రతిపక్షాల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు మరింత ద్రోహం చేయటానికి ఇది దారి తీయొచ్చు! ప్రభుత్వరంగంలోని రూ.50 వేల కోట్ల మేర వాటాల ఉపసంహరణకు ప్రతిపాదించటం మరీ దారుణం. ఈసారి కూడా కేటాయింపుల్లో తీరని ద్రోహం జరిగింది. గొప్ప సాయం అందిస్తున్నట్టు ప్రసంగంలో ప్రవచించినా, నిజంగా చూపిన ప్రేమ శూన్యం. ఎపి విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చటానికి నిర్దిష్టమైన ప్రస్తావన కానీ, కేటాయింపులు కానీ చేయలేదు. రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధులను అంతర్జాతీయ ద్రవ్య సంస్థల ద్వారా రుణం తీసుకోవటానికి సాయపడతామని చెప్పారే కానీ, గ్రాంటుగా ఒక్క రూపాయి కూడా విదిలించలేదు. ఈ అప్పును ఎవరు చెల్లిస్తారో, వడ్డీని ఎవరు భరిస్తారో స్పష్టత లేదు. అప్పు ఇప్పించటమే ఒక ఘనమైన సహాయం అని కేంద్రం మభ్యపెట్టదలిస్తే అది రాష్ట్ర ప్రజలతో క్రూర పరిహాసమే! పోలవరం ప్రాజెక్టు గురించి గొప్ప ప్రస్తావనలు చేసినా, నిధుల కేటాయింపు మీద కానీ, నిర్వాసితులకు పునరావాసం మీద కానీ ఒక్క మాటా లేదు. విశాఖ రైల్వే జోనూ, కడప స్టీలు ఫ్యాక్టరీ ఊసే లేదు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరించ బోమని ఆ మధ్య కేంద్ర మంత్రి కుమారస్వామి విశాఖలో కుంటి తుడుపు ప్రకటన చేశారు కానీ, ఈ బ్జడెట్లో అలాంటి భరోసా ఏమీ ఇవ్వలేదు. వెనకబడిన జిల్లాలకు సహాయం జాబితాలో ప్రకాశంను కూడా కలపటం హర్షించదగ్గదే కానీ, కొద్దిపాటి విదిలింపు నిధులతో ఒరిగేదేమీ ఉండదు. ఈ బ్జడెట్ ద్వారా రాష్ట్రానికి మేలు జరిగిపోయినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేయడం తొందరపాటే అవుతుంది. విభజన హామీలను అమలు జరపటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. రాజధాని నిర్మాణానికి, పోలవరం పూర్తికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకూ తగినన్ని నిధులు పొందటం మన హక్కు. గట్టిగా అడిగి, పోరాడి సాధించాలి. లేదంటే ఇలాంటి ప్రసంగాల ప్రహసనాలతో, అంకెల గారడీలతో మళ్లీ మళ్లీ మోసపోతూనే ఉంటాం. రాష్ట్ర విభజన జరిగి, పదేళ్లు గడిచిపోయాక కూడా 'అన్ని హామీలూ అమలు చేస్తా'మన్న దగ్గరే బిజెపి ప్రభుత్వం ఆగిపోవటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు.

# మేఘ మథనం లా చిరుజల్లులతో వర్షం






- ♦ జిల్లాలో అత్యధిక వర్షపాతం శాతం నమోదు, మహా మండలంలోనే.
- ♦ ఆగిన వరద ప్రభావం, గోదావరి వేడిగడ్డ బ్యారేజీలో తగ్గిన వరద నీరు.
- ♦ కమ్ముకొని ఉన్న మేఘాలు, ఊపిరి పీల్చుకున్న ఉమ్మడి మండల వాసులు.
- ♦ వర్షాల ప్రభావానికి కూలిపోయిన ఇండ్లకు పరిహారం అందించాలి, దెబ్బతిన్న
- ♦ రహదారులను మరమ్మతు పనులు తక్షణమే చేపట్టాల్సిన అవసరం.

**మహదేవపూర్, నేటిధాత్రి:**

ఉమ్మడి మండలంలో వారం రోజులుగా ఈడ తెరపకుండా భారీగా కురిసిన వానలతో మహాదేవపూర్ తో పాటు పలిమెల మండలాల్లోని గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు, ప్రస్తుతం మంగళ బుధ రెండు రోజులపాటు మేఘ మధనం లా సాధారణ చినుకులతో వర్షం రెండు రోజులపాటు కొనసాగింది. ప్రస్తుతం మబ్బులు కమ్ముకొని ఉన్నప్పటికీ సాధారణ చినుకులతో వర్షం కొనసాగుతుంది. ఇక ఉమ్మడి మండలంలోని గోదావరి పరివాహక గ్రామాల్లో అలాగే మేడిగడ్డ లక్ష్మీ గ్యారేజ్ తో పాటు సరస్వతి బ్యారేజ్ కాళేశ్వరం వద్ద ఉన్న త్రివేణి సంగమం గోదావరిలో వరద తగ్గుముఖం పట్టడంతో ఉమ్మడి మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాల్లో మహాదేవపూర్ ఉమ్మడి మండలం మాత్రం అత్యధిక వర్షపాతం నమోదు కావడం జరిగింది. మరోవైపు గోదావరి తోపాటు రెండు ప్రధాన బ్యారేజ్ లో కూడా పెద్ద మొత్తంలో వరదనీరు రావడం జరిగింది. మహారాష్ట్ర తో పాటు ఎగువ ప్రాంతాల్లో కురిసే భారీ వర్షాలకు ఉమ్మడి మండలంలోని అనేక గ్రామాల అతి సమీపం వరకు గోదావరి వరద నీరు రావడం గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. ఈ క్రమంలో అనేక గ్రామాల్లోని పురాతన ఇండ్లు గోడలు కూలి అనేక ఇబ్బందులకు గురికావడం జరిగింది. మరోవైపు వర్ష ప్రభావం కొనసాగడంతో నీరుగా ఇండ్లలోకి గోదావరి వరద నీరు రావడం తో గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు. రెండు రోజులుగా సాధారణంగా మేఘమనం చినుకులతో వర్షం కురవడం వాతావరణంలో మార్పు రావడంతో ఉమ్మడి మండల ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారు, మరోవైపు వరద ప్రభావం తగ్గుముఖం పట్టడంతో గోదావరి పరివాహక గ్రామాల ప్రజల్లో కలిగిన భయం శాంతింపబడింది.



భారీగా కురిసిన వర్షాలకు మహదేవ్పూర్ మండలంలోని కాలేశ్వరం అన్నారం పలుకుల తోపాటు మండల కేంద్రంలో అనేక ఇండ్ల గోడలు కూలడం జరిగింది. అలాగే పలిమెల మండలంలోని పంకెన మోదెడు ముకునూర్ నీలంపల్లి తోపాటు పలు గ్రామాల్లో పూరి గుడిసెలు అలాగే పెంకుటిల్ల గోడలు అత్యధిక శాతం కూలడం ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఉమ్మడి మండలంలో అనేక రహదారులు వరద నీటికి కొట్టుకపోయి ప్రస్తుతం రవాణా పాదాచారుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి, అన్నారం మరియు సంద్రుపల్లి మధ్యలో వాగు తెగి సుమారు ఐదు గ్రామాల ప్రజల రాకపోకలకు ప్రమాదంగా మారింది. జిల్లా కలెక్టర్ తక్షణమే కూలిపోయిన ఇండ్ల గోడల పేద ప్రజలకు అలాగే రహదారుల మరమ్మత్తు వంతెన మరమ్మత్తులకు సంబంధించి ఆయా అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని, ప్రత్యేకంగా రెండు మండలాల్లో కూలిపోయిన గోడలకు సంబంధించి వారిని తక్షణమే కలెక్టర్ నిధుల నుండి సహాయాన్ని అందించాల్సిన అవసరం ఉంది.

# మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మహాదేవపూర్, నేటిధాత్రి:**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో తాజా మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని బి ఆర్ ఎస్ శ్రేణులు కేక్ నువ్వు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు మహిళా అధ్యక్షురాలు స్వప్న మాజీ మహిళా అధ్యక్షురాలు అరుణ బెల్లంపల్లి మహేష్, యూత్ అధ్యక్షుడు రేవల్లి రాజశేఖర్, ఎండి అక్బర్, తారా చందు, రమేష్, సలీం బిగ్, మల్లేష్ తో పాటు భారత రాష్ట్ర సమితి అనుబంధ సంఘాల, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న నాయకులు

# అంత్యక్రియలకు జేకే ట్రస్ట్ ఆర్థిక సహాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల కేంద్రానికి చెందిన ఎరుకలి గానుగు చంద్రయ్య 24/7/2024 బుధవారం రోజు ఉదయం అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజెయడం జరిగింది. కార్యక్రమంలో జేకే.ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ చారి, పుట్టి ఆంజనేయులు,ఎరుకలి మాసయ్య, ఎరుకలి వెంకటయ్య, ఎరుకలు బుచ్చయ్య, ఎరుకలి పెంటయ్య, ఎరుకలి కృష్ణయ్య, ఎరుకలి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అసెంబ్లీలో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

▶▶ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్

**భూపాలపల్లి, నేటిధాత్రి:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశ నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ హాజరై అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో అనేకమైనటువంటి సమస్యలతో విద్యారంగా నతమతమవుతున్న విషయం ప్రభుత్వానికి పట్టదా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా విద్యారంగానికి ఈ నెలలో నిర్వహించే రాష్ట్ర బడ్జెట్ అసెంబ్లీలో 30% నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ గాని ఫీజు రియంబర్స్మెంట్ 8.వేల కోట్లపైగా పెండింగ్ లో ఉన్నటువంటి బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా ఎస్ ఎమ్ హెచ్ హాస్టలో హాస్టల్స్ పరిస్థితి రోజురోజుకు చాలా దారుణమైన పరిస్థితి ఎదురవుతోంది వర్షాకాల ప్రభావంతో ఎస్ ఎమ్ హెచ్ హాస్టలో హాస్టల్స్ లో ఉండి చదువుకునే విద్యార్థులకు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతున్నారు తక్షణమే ఎస్ ఎమ్ హెచ్ హాస్టలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని చర్యలు




తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లాలో వివిధ సమస్యలతో ప్రభుత్వ పాఠశాలలో కావచ్చు ప్రైమరీ పాఠశాలలు కావచ్చు శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను వెంటనే నూతన భవనాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాల పరిస్థితి గత కొన్ని సంవత్సరాలుగా ఉంది గురుకులాలలో చదువుకున్న విద్యార్థులు ఇరుకు ఇరుకు గదుల్లో అందులో నుండి ఆ రూమ్ లోనే క్లాసులు నిర్వహించే పరిస్థితి ఏర్పడుతుంది తక్షణమే అద్దె భవనాల్లో ఉన్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి అదేవిధంగా కేజీబీవీ హాస్టల్స్ లో అప్డేట్ చేశామని ప్రభుత్వం చెబుతుంది కానీ కేజీబీవీ హాస్టల్స్ లో ఉండే విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సరిపడా క్లాస్ రూమ్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అదే విధంగా సంక్షేమ హాస్టల్లో పరిస్థితి చాలా విషమంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు సంక్షేమ హాస్టల్ లో చదువుకున్న విద్యార్థులకు ట్రంకు పెట్టెలు యూనిఫామ్స్ బుక్స్ నోట్ బుక్స్ ఇతరత్రా కావలసినవన్నీ కూడా ఇంకా ఇవ్వలేదు తక్షణమే ఈ సమస్యలను అన్నిటిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని సమస్యల పరిష్కారానికి తగు కృషి చేయాలి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలి. జిల్లా కేంద్రంలోని కళాశాల వసతి గృహాలకు సొంత భవనాలు వెంటనే నిర్మించాలని వారు సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోమాత నరేష్ జిల్లా కమిటీ సభ్యులు స్వామి ఈశ్వర్ అఖిల్ శివ కేశవ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం




**కూకట్పల్లి, నేటిధాత్రి:**


ఈ బడ్జెట్ ఏ ఒక్కరికి కూడా ఆనందదా యకంగానూ ఉపయోగకరంగానూ లేదని అలాగే తెలంగాణకు గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి నాయకత్వం చేస్తున్న దారుణమైన వెన్నుపోటును తీవ్రంగా నిరసించారు.తెలంగాణ నుంచి ట్యాక్స్ రూపంలో కేంద్ర ప్రభుత్వానికి ఇస్తున్నప్పటికీ అందులో కనీసం పావు వంతు కూడా తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఖర్చు చెయ్యకపోవం పై తీవ్రంగా నిరసన తెలి య చేసారు. గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రా లపై ఎప్పు డడూ చిన్న చూపే చూసింది అంటే అధి కారానికి కావలసిన ఎంపీలు ఇవ్వక పోతే దక్షిణాది రాష్ట్రాలు దేశంలో భాగం కాదా? అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత రాష్ట్ర మంత్రులు ఎన్నోసార్లు కేంద్ర ప్రభుత్వ మంత్రులను కలిసి బిజెపి లోకసభ సభ్యులకు ఇద్దరు కేంద్ర మంత్రులకు తెలంగాణ ప్రజల మీద గౌరవం ఉంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ఐఐటీ లో సీటు సాధించిన విద్యార్థినికి రాష్ట్ర ప్రభుత్వం అండ

▶▶ తన చదువు పూర్తి అయ్యే దాకా ఆర్థిక సహాయం అందించాలని సీఎంఓ ఆదేశాలు

▶▶ ఉన్నత విద్యాభ్యాసానికి తొలగిన అడ్డంకులు




Revanth Reddy
@revanth_anumula
Follow
(23 జూలై, 2024)

**సిరిసిల్ల (నేటిధాత్రి):** ఐఐటీ పాట్నాలో సీటు సాధించిన పేద విద్యార్థినికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. తన చదువు పూర్తి అయ్యే దాకా ఆర్థిక సహాయం అందించాలని సీఎంఓ ఆదేశాలు జారీ చేసింది. ఉన్నత విద్యాభ్యాసానికి అడ్డంకులు తొలగిపోయాయి. రాజన్న సిరిసిల్ల వీర్నపల్లి మండలం గోనే నాయక్ తండాకు చెందిన బదావత్ రాములు – సరోజ దంపతులకు ముగ్గురు కూతుర్లు. ఇద్దరు డిగ్రీ పూర్తి చేసి, వ్యవసాయ పనుల్లో సహాయ పడుతున్నారు. మూడో కూతురు మధులత జేఈఈ మెయిన్ లో ప్రతిభ చూపి ఎస్టీ కేటగిరిలో 824వ ర్యాంక్ సాధించారు. పాట్నా ఐఐటీ లో సీట్ వచ్చింది. అయితే రూ. 3 లక్షల ఫీజు చెల్లించలేని స్థితిలో ఉంది. ఆమె ఆర్థిక ఇబ్బందులను మీడియా, వివిధ మాధ్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సీఎంఓ దృష్టికి వెళ్లింది. వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ విద్యార్థినిని హైదరాబాద్ పిలిపించారు. ఆమెకు చదువు పూర్తి చేసేందుకు కావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ నుంచి నిధులు అందించనున్నారు. ఆ విద్యార్థినిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఆమె చదువులో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తదితరులకు మధులత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఐఏఎస్ స్మితా సబర్వాల్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలి

**భూపాలపల్లి, నేటిధాత్రి:**

స్మితా సబర్వాల్ మాటలతో వికలాంగుల మనో భావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. జాతీయ,రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ప్రత్యేక చట్టలు, రిజర్వేషన్లు కల్పిస్తుంన్న ఈ రోజులలో స్మితా సబర్వాల్ ఉన్నతమైన పదవిలో ఉండి ఇలాంటి వాఖ్యలు చేయడం సబబు కాదు. మహారాష్ట్ర కు చెందిన ప్రంజల్ పాటిల్ ఐఏఎస్ ఒక వికలాంగురాలు ఇరా సింఘాలు ఒక ఐఏఎస్ ఒక వికలాంగురాలు. ఎంతో మంది ని ఐఏఎస్ లు తీర్చి దిద్దుతున్న బాలలత కూడా ఒక వికలంగురాలు. ఖగోళ శాస్త్రాన్ని గడ గడ లాడించిన స్టీఫెన్ హాకింగ్ కూడా ఒక వికలాంగుడు. అమెరికా కు చెందిన పైలట్ జెస్సికా కాక్స కూడా ఒక వికలాంగురాలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది వికలాంగులు వికలాంగుల సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు... స్మీత సబర్వాల్ యావత్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలి, ఆమె పై వికలాంగుల చట్టం 2016 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ డి ఇండియా భూపాలపల్లి జిల్లా కమిటీ అధ్యక్షులు గుండెబోయిన నీలాంబరం, వంగ నరసయ్య, భూమా స భూమయ్య, వెంగళ రమేష్, వావిలాల గణేష్, తిక్క సామి, దాసారపు రఘుపతి, అడప ప్రసాద్, సున్నాల వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది.

# కాలువ నిర్మాణం చేయకుండా వదిలి వేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

**వనపర్తి నేటిధాత్రి:**

వనపర్తి పట్టణంలో 17వ వార్డులో పాత బజార్లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి గుడి పక్కన అసంపూర్తిగా కాలువ నిర్మాణం చేపట్టకుండా వదిలే వదిలేసిన కాంట్రాక్టర్ పై పట్టించుకోని మున్సిపల్ అధికారులపై పై చర్యలు తీసుకోవాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ బాషా దుబాయ్ మైను జిల్లా కలెక్టర్ ను కోరారు అసంపూర్తిగా కాల్వ కట్టకుండా వదిలేశారని సైల్లకు రక్షణ లేకపోవడంతో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నదని వారన్నారు .వర్షాల వల్ల దోమలు పుట్టి ప్రజలకు కుట్టి డెంగీ మలేరియా విషద్వరాలకు గురయ్య ప్రమాదం ఉన్నదని వెంటనే మున్సిపల్ చైర్మన్ కమిషనర్ స్పందించి తాత్కాలికంగా ఒక పైపును కాలువ దగ్గర వేసి కలిపితే మురికి నీరు ముందరికి పోయే అవకాశం ఉన్నదని వారు పేర్కొన్నారు



# జిల్లా ఎస్పీ ని కలిసిన జన సమితి ఖాదర్ పాషా




**వనపర్తి, నేటిధాత్రి:**

వనపర్తి జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాల యంలో నూతనంగా వచ్చిన ఎస్పీ రావుల గిరిధర్ ను తెలంగాణ జిల్లా జన సమితి అధ్యక్షులు ఏం ఏ ఖాదర్ పాషా కలిసి మొక్కను అందజేశారు . ఖాదర్ వెంట కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్ కా జా మైనుద్దీన్ చాంద్ పాషా వనపర్తి మోచా సంఘం అధ్యక్షులు శంకర్ ఉన్నారు

# భారీ వర్షాలపై పాడి పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

- ♦ తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం
- ♦ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్

**మంచిర్యాల, నేటిధాత్రి:**

తెలంగాణలో గత వారం రోజుల నుండి భారీ వర్షాలు కురవడం వలన పశు కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల,మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ కొన్ని రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెద్ద వాగులు పొంగి పొర్లుతున్నాయి. గొర్రెల కాపరులు వాగులు, ఒర్రెలు గొర్రెలను, పశువులను దాటించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ, పిడుగులు పడేటప్పుడు చెట్ల కింద ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా గొర్రెలకు మేకలకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి .ఇప్పుడు బ్లూ టంగ్ వ్యాక్సిన్ నీలి నాలిక వ్యాధి కి మరియు పుట్ ట్రాక్టట్ వ్యాక్సిన్ గాలి కుంటి వ్యాది కి తప్పనిసరిగా గొర్రెలకు మేకలకు,పశువులకు టీకాలు ఇప్పించాలి. లేదంటే వ్యాధుల పాలై ఎక్కువ పశువులు చనిపోయే ప్రమాదం ఉంది. అదేవిధంగా గ్రామాలలో పాత ఇండ్లు గుడిసెలు వద్దకు వెళ్లకుండా కరెంటు స్తంభాల పక్కన నిలబడడం ఇలాంటివి చేయకూడదు. మీ ఇంట్లో తడి వున్నా ప్రదేశలాల్లో కరెంటు పనులు ఏమీ చేయరాదు. అవసరముంటే తప్ప బయటికి వెళ్లకుండా చిన్న పిల్లలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర గ్రామ ప్రజలకు తెలియజేశారు.






## రోడ్డు ప్రమాదంలో విద్యుత్ తీగలు తెగిపడి ఒకరి మృతి



**డేస్క్, నేటిదాత్రి:** అమరావతి, ఏపీలోని చిత్తూరు జిల్లా పులిచర్ల మండలం గొట్టిగంటివారిపల్లె సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఐదుగురి పరిస్థితి విషమంగా మారింది. ఒంగోలుకు చెందిన ఏవీఆర్ సంస్థలో బిహార్ ఒడిశా కు చెందిన నిర్మాణ రంగ కూలీలు పనిచేస్తున్నారు. వీరంతా గొట్టిగంటివారిపల్లె వద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి వెళ్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో విద్యుత్ తీగలు తెగిపడి ఒకరు మృతి చెందగా 13 మందికి గాయాలు అయ్యాయి. గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను పోలీసులు తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## నేపాల్ లో ఘోర విమాన ప్రమాదం



**డేస్క్, నేటిదాత్రి:**

నేపాల్ లో ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. శౌర్య ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో అదుపుతప్పి కూలిపోయింది రాజధాని కాఠ్‌మాండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం 11 గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. 19 మంది సిబ్బందితో పొఖార్‌కు బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన క్షణాల్లోనే కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో విమానం దగ్ధమైంది. మరోవైపు ఈ దుర్ఘటనలో 18 మంది మృతి చెందగా.. పైలట్ 37 ఏళ్ల మనీశ్ షక్య ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్ వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న పైలట్‌ను వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. విమానం కూలిపోయిన దృశ్యాలు కింది వీడియోల్లో చూడొచ్చు..


## షార్క్ చేపల్లో కొకైన్.. ఆ నీటిని తాగటంతోనే..!



**డేస్క్, నేటిధాత్రి:**

బ్రెజిల్‌లోని రియో డీ జనీరో సరిహద్దు నీటి వనరుల్లోని షార్క్ చేపల్లో కొకైన్ గుర్తించటం సంచలనం రేపింది. దీని ప్రభావంతో వాటి వ్యవహారశైలిలో మార్పులు వస్తున్నాయని, విచిత్రంగా ప్రవర్తిస్తున్నాయని శాస్త్రవేత్తలు తేల్చారు. వాటి కండరాల్లో సాధారణ మోతాదు కన్నా 100 రెట్లు అధికంగా కొకైన్ ఆనవాళ్లు ఉన్నట్టు గుర్తించారు. అయితే, వీటికి కొకైన్ ఎక్కడి నుంచి వస్తున్నదో తెలియక తలలు పట్టుకుంటున్నారు. అక్రమంగా డ్రగ్స్ తయారుచేస్తున్న ల్యాబ్‌ల నుంచి నీటిని నీటి వనరుల్లోకి వదలటం వల్ల, ఆ నీటిని తాగటంతో షార్క్‌ల శరీరంలో కొకైన్ చేరుతున్నదన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే షార్క్‌లలో కొకైన్ స్థాయిలు అత్యధికంగా ఉన్నాయని, పరిస్థితి ఇలాగే కొనసాగితే.. వాటి కంటి చూపు మందగించి, వేటాడే శక్తిని కోల్పోతాయని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేశారు. చాకొలెట్‌లో 4 కృత్రిమ దంతాలు భోపాల్: చాకొలెట్‌లో నాలుగు కృత్రిమ దంతాలు కనిపించడంతో మాయా దేవి గుప్తా అవాక్కయ్యారు. ఆమె మధ్య ప్రదేశ్‌లోని ఖర్గోన్‌లో స్కూల్ ప్రిన్సిపాల్‌గా పనిచేసి, పదవీ విరమణ చేశారు. అనంతరం ఓ సంస్థలో స్వచ్ఛందంగా టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆ సంస్థలోని ఓ బాలునికి పుట్టిన రోజు సందర్భంగా తనకు ఓ చాకొలెట్ ఇచ్చారు. కొన్ని రోజుల తర్వాత ఆమె దానిని తిన్నారు. పాపులర్ బ్రాండ్‌కు చెందిన ఆ చాకొలెట్‌లో 4 కృత్రిమ పళ్లు ఉండటంతో, జిల్లా ఆహార భద్రత, ఔషధాల నియంత్రణ శాఖకు ఫిర్యాదు చేశారు. ఆ చాకొలెట్‌ను అమ్మిన దుకాణంలో శాంపుల్స్‌ను తీసుకుని, పరీక్షల కోసం పంపినట్లు అధికారులు తెలిపారు.

## కుప్వారాలో ఎన్‌కౌంటర్..



**డేస్క్, నేటిదాత్రి:** జమ్మూ కశ్మీర్ కుప్వారా ప్రాంతంలో మంగళవారం రాత్రి నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతున్నది. ఈ ఘటనలో బలగాలు ఓ ఉగ్రవాదిని హతమార్చాయి. ప్రస్తుతం సంఘటనా స్థలంలో బలగాలు తనిఖీలు కొనసాగిస్తున్నాయి. ఎన్‌కౌంటర్‌లో ఒక ఆర్మీ జవాను సైతం గాయపడ్డాడు. భారత సైన్యానికి చెందిన చినార్ కార్ప్స్ ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. మంగళవారం ఉత్తర కశ్మీర్ సరిహద్దు జిల్లా కుప్వారాలోని లోలాబ్‌లో భద్రతా దళాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు మొదలయ్యాయి. ఆ తర్వాత ప్రాంతంలో భద్రతా బలగాలు చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. భారత సైన్యం చినార్ కార్ప్స్, కుప్వారాలోని కౌట్ ప్రాంతంలో ఉగ్రవాదుల సంచారంపై పక్కా సమాచారం అందింది. ఈ మేరకు సైన్యం, జమ్మూ కశ్మీర్‌లో పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. బుధవారం అనుమానాస్పద కదలికలు కనిపించాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలను చూసి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో బలగాలు తిప్పికొట్టాయి. దాంతో ఓ ఉగ్రవాది ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనలో ఓ జవాన్ గాయపడ్డారు. కుప్వారా పోలీసులు, 28, 22 నేషనల్ రైఫిల్స్ ఆఫ్ ఆర్మీ సైనికులతో కలిసి ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కార్డన్ బిగించడం చూసి ఉగ్రవాదులు సైనికులపై కాల్పులు జరిపి అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పూంచ్‌లో చొరబాటు పథకం విఫలమైంది. ఓ సైనికుడు వీరమరణం పొందాడు. మంగళవారం ఉదయం భారత్–పాకిస్థాన్ నియంత్రణ రేఖ వద్ద కృష్ణాలోయలోని బట్టాల్‌లో సరిహద్దు ఆవల నుంచి చొరబాటు కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. ఈ కాల్పుల్లో ఓ ఆర్మీ జవాను వీరమరణం పొందాడు. వీరమరణం పొందిన సైనికుడిని లాన్స్ నాయక్ సుభాష్ చంద్రగా గుర్తించారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లా సాదాబాద్ తహసీల్‌లోని నాగమణి గ్రామ నివాసి. సోమవారం రాత్రి ఈ ప్రాంతంలో భారీ వర్షం కురుస్తున్న సమయంలో పాక్ ఆక్రమిత బట్టాల్ ప్రాంతం నుంచి తెల్లవారుజామున 3 గంటలకు ఇద్దరు నుంచి ముగ్గురు ఉగ్రవాదులు చొరబడడం సైనికులు గమనించారు. ఆ తర్వాత ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఉగ్రవాదులు విసిరిన గ్రెనేడ్‌తో లాన్స్ నాయక్ సుభాష్ చంద్ర తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను వెంటనే ఫార్వర్డ్ పోస్టు వద్దకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేస్తుండగా మృతి చెందారు.

## కేరళలో నిఫా




**మలప్పురం, నేటిధాత్రి:**

కేరళలో నిఫా వైరస్ సోకి 14 ఏళ్ల బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే అతని కుటుంబంతో టచ్‌లోకి వచ్చిన బంధువుల్లో 17 మందికి పరీక్షలో నెగటివ్ వచ్చింది. దీనిపై ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ మీడియాతో మాట్లాడుతూ.. బాధితుడితో టచ్‌లో ఉన్న 17 మందికి చెందిన ఉమ్మి శ్యాంపిళ్లను టెస్ట్ కోసం పంపామని, అయితే వాటి ఫలితాల్లో వైరస్ లేనట్లు గుర్తించామన్నారు. మలప్పురంకు చెందిన కుర్రాడు గత ఆదివారం నిఫా సోకి మృతిచెందాడు. మలప్పురంలో ఐసోలేషన్‌లో ఉన్నవారు 21 రోజుల పాటు క్వారెంటైన్‌ను కొనసాగించాలని మంత్రి పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్య చట్టాల ప్రకారం ప్రోటోకాల్‌ను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత బంధువులకు నిఫా సోకకున్నా.. ఆ ప్రాంతంలో మాత్రం నిబంధనలు అమలులో ఉంటాయని మంత్రి తెలిపారు. ఆంక్షలను ఇప్పుడు ఎత్తివేయలేమన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాల,ఇ ఎప్పుడూ పబ్లిక్ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని పేర్కొన్నారు.

## సముద్రం అట్టడుగున డార్క్ ఆక్సిజన్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**



సముద్రం అట్టడుగున డార్క్ ఆక్సిజన్ (దాదాపు 13 వేల అడుగుల లోతున ఉత్పత్తి అయ్యే ఆక్సిజన్‌ను డార్క్ ఆక్సిజన్ అంటారు) ఉత్పత్తి కావటం శాస్త్రవేత్తలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. ఎలాంటి జీవి ప్రమేయం లేకుండా, సూర్యరశ్మి పడకుండా పసిఫిక్ మహా సముద్రంలో ప్రాణవాయువు ఉత్పత్తి కావటమే అందుకు కారణం. దీన్ని బట్టి సముద్రపు అడుగు భాగంలో ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేయొచ్చన్న అభిప్రాయం బలపడుతున్నదని స్కాటిష్ అసోసియేషన్ ఫర్ మరైన్ సైన్సెస్ శాస్త్రవేత్తలు చెప్తున్నారు. 2013లోనే తొలిసారిగా దీన్ని గుర్తించగా, పూర్తి అధ్యయనం తర్వాత ఈ అంశాన్ని ఓ జర్నల్‌లో ప్రచురించారు.

## ఈ-కోర్టులకు 1,500 కోట్లు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**



కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ఈ–కోర్టుల ప్రాజెక్టులో మూడో దశ కోసం 2024–25 ఆర్థిక సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో రూ. 1,500 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కింది కోర్టుల్లో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అప్‌గ్రేడ్ చేస్తారు. ఈ–కోర్టుల ప్రాజెక్టులోని మూడో దశను కేంద్ర క్యాబినెట్ గత ఏడాది సెప్టెంబరులో ఆమోదించింది. దీనికి రూ. 7,210 కోట్లు ఖర్చవుతుందని తెలిపింది. అన్ని కోర్టుల్లోని అన్ని రికార్డులను డిజిటలైజ్ చేస్తారు. దీనికి నాలుగేళ్ల సమయం పడుతుందని అంచనా వేశారు. దీని కోసం రూ. 2,038.40 కోట్లు ఖర్చవుతుందని, మొత్తం 3,108 కోట్ల డాక్యుమెంట్లను డిజిటలైజ్ చేయవలసి ఉంటుందని ఓ అధికారి చెప్పారు.

## 2.62 లక్షల కోట్లతో రైల్వే పద్దు


- భద్రతకు 1.08 లక్షల కోట్ల ఖర్చు
- రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**

కొత్త బడ్జెట్‌లో కేంద్రం భారతీయ రైల్వేకు రూ. 2.62 లక్షల కోట్లు కేటాయించింది. రైల్వే అనే పదాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన 83 నిమిషాల బడ్జెట్ ప్రసంగంలో ఒక్కసారి మాత్రమే పలకడం గమనార్హం. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ ఇంతటి భారీ కేటాయింపులు గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. మొత్తం కేటాయింపుల్లో రూ. 1.08 లక్షల కోట్ల నిధులను రైల్వే భద్రత వ్యవస్థల మెరుగు, రైల్వే మార్గాల్లో కవచ్ వ్యవస్థ ఇన్‌స్టాలేషన్‌కు వినియోగించనున్నట్టు తెలిపారు. ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ వ్యవస్థ 'కవచ్' ఇన్‌స్టాలేషనే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతల్లో ఒకటని చెప్పారు. రైల్వే భద్రతా చర్యల్లో భాగంగా పాత ట్రాకుల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా సిగ్నలింగ్ వ్యవస్థ మెరుగుపరుస్తామని, రైల్వే ఓవర్, అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మిస్తామని, కవచ్ వ్యవస్థను ఇన్‌స్టాల్ చేస్తామని అశ్విని వైష్ణవ్ తెలిపారు. కవచ్ 4.0 ఇటీవలిని ఆమోదం పొందిందని, ఇన్‌స్టాలేషన్‌ను త్వరితగతిన చేపడుతామని పేర్కొన్నారు. కోచ్ ఫ్యాక్టరీ లేదు..కొత్త ప్రాజెక్టులు లేవు : ఎస్‌సీఆర్ ఎంప్లాయిస్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కొత్త రైల్వే ప్రాజెక్టులు, కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేకుండాపోయిందని ఎస్‌సీఆర్ ఎంప్లాయిస్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు అభిప్రాయపడ్డారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. రైల్వే అభివృద్ధికి దాదాపు 3,00,000 ఉద్యోగాల భర్తీకి పోస్టులు మంజూరు కావాల్సి ఉన్నదని, కేంద్ర బడ్జెట్‌లో అలాంటి ప్రస్తావన ఏదీ లేకుండాపోయిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రైల్వే ఉద్యోగులకు సంబంధించిన 8వ వేతన సంఘం ప్రస్తావన కూడా బడ్జెట్‌లో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

## నేపాల్‌లో వరుసగా విమాన ప్రమాదాలు



**డేస్క్, నేటిధాత్రి:** నేపాల్ వరుసగా విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇవాళ కూడా నేపాల్ రాజధాని ఖాట్మండులో ఓ ఎయిర్‌క్రాఫ్ట్ కుప్పకూలింది. త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో టేకాఫ్ అయిన కాసేపటికే కూలిపోయింది. ఈ ప్రమాదంలో 19 మంది దుర్మరణం పాలయ్యారు. ఇంజిన్‌లో లోపం కారణంగా పొఖారా సిటీలో ఆగిపోయిన ఓ ఎయిర్‌క్రాఫ్ట్‌ను రిపేర్ చేసేందుకు టెక్నీషియన్స్‌ను తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో ఎయిర్‌క్రాఫ్ట్‌లో ఇద్దరు సిబ్బంది, 17 మంది టెక్నీషియన్స్ ఉన్నారని అధికారులు తెలిపారు. అయితే గడిచిన 12 సంవత్సరాల కాలంలో నేపాల్‌లో 13 విమాన ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. వాటిలో 2023 జనవరి 16న జరిగిన ప్రమాదం అత్యంత తీవ్రమైనది. ఆ ప్రమాదంలో 72 మంది ప్రాణాలు కోల్పోయారు. గత పన్నెండేళ్లుగా సగటున ఏడాదికి ఒక ప్రమాదం చొప్పున జరుగుతున్నది. ఈ నేపథ్యంలో ఎందుకు నేపాల్‌లో వరుసగా విమాన ప్రమాదాలు జరుగుతున్నాయనే ప్రశ్న తలెత్తుతోంది. అయితే ఈ ప్రశ్నకు నిర్వహణా లోపమే కారణమనే సమాధానం వస్తోంది. నేపాల్ ఆర్థికవ్యవస్థ పటిష్టంగా లేకపోవడంతో అక్కడ ఎయిర్‌క్రాఫ్ట్‌ల నిర్వహణ సక్రమంగా లేదు. సరైన మౌలిక సదుపాయాలు లేవు. సిబ్బందికి శిక్షణంగా కూడా నాణ్యంగా లేదు. అందుకే నేపాల్‌లో సగటున ఏడాదికి ఒక్క విమాన ప్రమాదం జరుగుతున్నదని చెప్పవచ్చు.

## పట్టణ భూ రికార్డుల డిజిటలైజేషన్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**



గ్రామీణ ప్రాంతాల్లోని భూములకు విశిష్ఠ గుర్తింపు నంబర్ లేదా 'భూ–ఆధార్' నంబర్ కేటాయిస్తామని, పట్టణ ప్రాంతాల్లోని భూమి రికార్డులను డిజిటలైజేషన్ చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పలు భూ సంస్కరణలను ప్రతిపాదించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఈ భూ సంస్కరణలను అమలు చేసేందుకు రాష్ట్రాలతో కలిసి పనిచేస్తామని చెప్పారు. వచ్చే మూడేండ్లలో ఈ సంస్కరణలను పూర్తి చేయడంలో రాష్ట్రాలను ప్రోత్సహించడానికి ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. 'గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చేపట్టబోయే సంస్కరణల్లో 1. భూ యాజమాన్యం, ప్రణాళిక, నిర్వహణ, (2) పట్టణ ప్రణాళిక, వినియోగం, భవన నిర్మాణాలకు నిబంధనలు ఉంటాయి. వీటి అమలుకు రాష్ట్రాలకు ఆర్థిక సహాయం అందజేస్తాం' అని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని భూములకు 'యూనిక్ ల్యాండ్ పార్శిల్ ఐడెంటిఫికేషన్ నంబర్ (యూఎల్‌పీఐఎన్) లేదా భూ–ఆధార్ నంబర్ కేటాయిస్తామని తెలిపారు. పన్ను విధింపునకు అర్హమైన (కెడస్ట్రల్) భూముల డిజిటలైజేషన్, ప్రస్తుత యాజమాన్యం ప్రకారం మ్యాప్ సబ్ డివిజన్ల సర్వే, ల్యాండ్ రిజిస్ట్రీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. సంస్కరణల్లో భాగంగా రుణ వసతి, వ్యవసాయ సంబంధిత సేవలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. ఇక పట్టణ ప్రాంతాల్లో జీఐఎస్ మ్యాపింగ్ ద్వారా ల్యాండ్ రికార్డులను డిజిటలైజ్ చేస్తామని తెలిపారు. ఆస్తుల వివరాల నిర్వహణ, ఉన్నతీకరణ, పన్ను యాజమాన్యానికి సంబంధించి ఐటీ ఆధారిత వ్యవస్థను ఏర్పాటుచేస్తామని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక పురోభివృద్ధికి దోహదం చేస్తామని చెప్పారు.

## రిమోట్‌తో బ్రెయిన్ కంట్రోల్

♦ ప్రత్యేక పరికరాన్ని అభివృద్ధి చేసిన దక్షిణకొరియా

**సియోల్, నేటిధాత్రి:** హీరో సూర్య నటించిన 'సెవెన్త్ సెన్స్' సినిమా చూశారా? అందులో విలన్ వశీకరణ విద్యతో ఎదుటివారి మెదడుని ఆధీనంలోకి తీసుకొని కండ్లతోనే ఆడిస్తాడు. ఇలాంటివి సినిమాలు, కథల్లోనే సాధ్యమని ఇప్పటివరకూ అనుకొన్నాం. అయితే, నిజ జీవితంలోనూ అవతలి వ్యక్తి మెదడును నియంత్రించవచ్చని దక్షిణ కొరియాకు చెందిన కొరియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బేసిక్ సైన్స్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

### ఎలాగంటే?

ఎదుటి వ్యక్తుల మెదళ్లను ఆధీనంలోకి తీసుకోవడానికి టీవీ రిమోట్ లాంటి ప్రత్యేక పరికరం అవసరమని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. తాము అభివృద్ధి చేసిన ప్రత్యేక పరికరంలోని అయస్కాంత క్షేత్రాలను ఉపయోగించి మెదడును వశం చేసుకోవచ్చని అంటున్నారు. బ్రెయిన్ మాడ్యులేటింగ్ టెక్నాలజీ సాయంతో సృష్టించే ఈ ప్రత్యేక తరంగాలు మెదడుతో అనుసంధానమై.. రిమోట్ ద్వారా ఇచ్చే ప్రత్యేక కమాండ్‌లను నెరవేరుస్తాయని చెప్తున్నారు. ఎలుకలపై చేసిన ప్రయోగం విజయవంతమైందని, త్వరలో మనుషుల మీద కూడా ఈ తరహా ప్రయోగాలు చేయనున్నట్టు వెల్లడించారు.




### ఏ రంగాల్లో వినియోగిస్తారంటే?

'మ్యాగ్నెటో–మెకానికల్ జెనెటిక్స్'గా పిలుస్తున్న ఈ టెక్నాలజీని మెదడు పనితీరు, ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్స్, టూ వే బ్రెయిన్ కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్, నాడీ సంబంధ వ్యాధుల నిర్ధారణలో ఉపయోగించవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు.


## పేపర్ లీక్‌లకు పాల్పడితే జైలు శిక్ష, రూ.10 లక్షల ఫైన్

**డేస్క్, నేటిధాత్రి:** నీట్–యూజీ పేపర్ లీక్ వ్యవహారం ఇటీవలే దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పేపర్ లీకేజీలకు అడ్డుకట్ట వేసేందుకు, ప్రభుత్వ నియామక పోటీ పరీక్షల్లో అక్రమాలను నియంత్రించేందుకు కీలక బిల్లును తీసుకొచ్చింది. సీట్ పేపర్ లీక్, అక్రమాలకు బీహార్ రాష్ట్రం కేంద్ర బిందువుగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రశ్నపత్రాల లీక్‌లు, ఇతర అవకతవకలను అరికట్టడానికి నితీశ్ కుమార్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. బీహార్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బిల్లు 2024ను అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టింది. ఆ రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి విజయ్ కుమార్ చౌదరి సభలో బిల్లును ప్రవేశపెట్టారు. అయితే, అసెంబ్లీ నుంచి ప్రతిపక్షాలు వాకౌట్ చేయగా.. మూజువాణి ఓటుతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. తాజా బిల్లు ప్రకారం.. ప్రభుత్వ నియామక పోటీ పరీక్షల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉండనున్నాయి. మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష ఉంటుంది. అంతేకాదు రూ. 10లక్షల జరిమానాతోపాటు కఠిన శిక్షను అమలు చేయనున్నారు



FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News
25-07-2024 నేటిధాత్రి



# విజయ్ లుక్ లీక్ అయ్యిందా.. కావాలనే లీక్ చేశారా.?

అర్జున్ రెడ్డి, గీతా గోవిందం, మహానటి, వంటి చిత్రాలతో యూత్‌లో మంచి క్రేజ్‌ను సంపాదించుకున్నాడు టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ. అయితే ఈ రౌడీ హీరోకి గత కొంత కాలంగా కలిసిరావడం లేదు. ఈ మధ్యకాలంలో విజయ్ నటించిన లైగర్ సినిమా డిజాస్టర్ అవ్వడంతో పాటు చాలా విమర్శలు అందుకుంది. ఆ తరువాత వచ్చిన ఖుషితో పాటు ఫ్యామిలీ స్టార్ సినిమాలు ఫ్లాప్ అందుకున్నాయి. అయితే ప్రస్తుతం విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. వీడి12 గా వస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ నిర్మిస్తుంది. ఈ చిత్రంలో విజయ్ దేవర కొండ గూఢాచారిగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలోని పాత్ర కోసం అతడు మేకోవర్ అయిన లుక్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఆ లుక్‌లో విజయ్ దేవరకొండ చాలా షార్ట్ హెయిర్‌తో గడ్డం కూడా పూర్తిగా ట్రిమ్ చేసి ఉన్నాడు. సోషల్ మీడియాలో రివీల్ అయిన అతని లుక్ చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. అసలు ఆ లుక్‌ని లీక్ చేసింది ఎవరా.. అని? చిత్రబృందం విచారణ జరుపుతుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శ్రీలంకలో జరుగుతుంది. దీంతో అక్కడి నుంచే ఈ లుక్ లీక్ అయ్యినట్లు సమాచారం. ఇక సినిమా యూనిట్ ఈ విజయ్ దేవరకొండ లుక్ లీక్ అయిన వెంటనే సోషల్ మీడియా నుండి తొలగించే ప్రయత్నం చేసింది. విజయ్ దేవరకొండ లుక్ లీక్ అయ్యిందా? లేక కావాలనే లీక్ చేస్తున్నారా.. అంటూ కామెంట్స్ వస్తున్నాయి.

# ‘హరి హర వీరమల్లు’లో ఐటమ్ సాంగ్

## సీక్రెట్‌ను రివీల్ చేసిన అనసూయ

యాంకర్ నుంచి యాక్టర్ గా మారిన అనసూయ భరద్వాజ్ తనకంటూ ఒక గుర్తింపును సాధించుకుంది. ఈటీవీలో ప్రసారమయ్యే జబర్దస్త్ కామెడీ షోలో గ్లామరెస్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఈ భామ తర్వాత మంచి యాంకర్‌గా పేరు తెచ్చుకుంది. యాంకర్ నుంచి నటిగా మారిన అనసూయకు సోగ్గాడే చిన్ని నాయన సినిమాలో నాగార్జునతో కలిసి నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా హిట్ అవ్వడం తర్వాత క్షణంలో నటించడం ఆ తర్వాతా అది కూడా హిట్ ఇలా వెంట వెంటనే జరిగాయి. ఆ తర్వాత అగ్ర దర్శకుడు సుకుమార్ దర్శకత్వం వహించిన రంగస్థలం సినిమాలో రంగమ్మత్త అనే పాత్రలో నటించి గుర్తింపు తెచ్చుకుంది అనసూయ. దీంతో అనసూయకు తిరుగులేకుండా పోయింది. ప్రస్తుతం పుష్ప సీక్వెల్‌లో నటిస్తుంది. తొలిపార్టులో మంగళం శ్రీను భార్యగా అద్భుతమైన పర్ఫార్మెన్స్ ఇచ్చింది. ఇక సీక్వెల్ లో ఈమె పాత్రకు మరింత స్కోప్ ఉండనుందని తెలుస్తుంది. అయితే ఇటీవల ఒక టీవి షోలో పాల్గొన్న అనసూయ ఒక క్రేజీ సీక్రెట్‌ను రివీల్ చేసింది. తాను పవన్ కళ్యాణ్‌తో కలిసి %-%హరి హర వీరమల్లు సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ చేశానని నాకు ఈ విషయాన్ని చెప్పుకోవడం చాలా గర్వంగా ఉంది అన్నారు అనసూయ. అంతకుముందు పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది చిత్రంలో ఐటమ్ సాంగ్ చేయమని ఆఫర్ వచ్చింది. కానీ నేను అప్పుడు నేను ప్రెగ్నెంట్ గా ఉండటం వలన చేయలేకపోయాను. కానీ హరి హర వీరమల్లుతో ఆ కోరిక నేరవేరిందని తెలిపింది.







# హాలీవుడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘జోకర్’ ట్రైలర్ రిలీజ్

హాలీవుడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జోకర్ సినిమాకు సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. ‘జోకర్: ఫోలీ ఏ డీక్స్’ అంటూ ఈ సినిమా రానుండగా.. టాడ్ ఫిలిప్స్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం గ్రాఫిక్స్ పనుల్లో బిజీగా ఉంది. రీసెంట్‌గా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేసిన నేడు ట్రైలర్‌ను వదిలారు. గోతమ్ సిటీని నాశనం చేసిన జోకర్‌ను జైలులో వేస్తారు పోలీసులు. అయితే జైల్‌లో ఉన్న జోకర్‌కి లేడిగాగా పరిచయం అవుతుంది. వీళ్ల పరిచయం ప్రేమగా ఎలా మారింది. ఆ తర్వాత ఏం జరిగింది అనే స్టోరీతో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రం అక్టోబరు4, 2024న థియేటర్లలోకి రానుంది. జోక్విన్ ఫీనిక్స్‌తో పాటు పాప్‌స్టార్ లేడీగాగా ఈ సినిమాలో లీడ్ రోల్ పోషిస్తుంది. 2021లో వచ్చిన జోకర్ సినిమా గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. డీసీ కామిక్స్‌లో భాగంగా మూడేళ్ల కిందట వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. ఇక ఈ సినిమాలో నటనకు గాను జోక్విన్ ఫీనిక్స్ ఉత్తమ నటుడిగా అకాడమీ అవార్డు కూడా అందుకున్నాడు. ఇప్పుడు ఇదే సినిమాకు ‘జోకర్: ఫోలీ ఏ డీక్స్’ పేరిట సీక్వెల్ వస్తుంది.


# బచ్చన్ మాస్ జాతర



రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ‘మిస్టర్ బచ్చన్’. హరీష్‌శంకర్ దర్శకుడు. ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని రెండో గీతం ‘రెప్పల్ డప్పుల్’ను ఈ నెల 25న విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాటకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో ఆయన కలర్‌ఫుల్ ఫ్యాన్సీ కాస్ట్యూమ్స్‌లో కనిపిస్తున్నారు. మిక్కీ జే మేయర్ స్వరపరచిన ఈ గీతం హుషారైన బీట్‌తో సంగీత ప్రియుల్ని ఆకట్టుకుంటుందని, రవితేజ డ్యాన్స్ ప్రత్యేకాకర్షణగా నిలుస్తుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ సినిమాలో రవితేజ..అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపిస్తారని, మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. భాగ్యశ్రీబోర్సే, జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జే మేయర్, సహనిర్మాత: వివేక్ కూచిభొట్ల, రచన-దర్శకత్వం: హరీష్‌శంకర్.

# అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు కంగువ

తమిళ అగ్రనటుడు సూర్య నటిస్తున్న పాన్‌ఇండియా సినిమా ‘కంగువ’ అక్టోబర్ 10న దసరా కానుకగా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాకు సంబంధించిన మ్యూజిక్ ప్రమోషన్స్‌ని మేకర్స్ ప్రారంభించారు. మంగళవారం సూర్య పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాలోని తొలిపాటను మేకర్స్ విడుదల చేశారు. శ్రీమణి రాసిన ఈ పాటను, దేవిశ్రీప్రసాద్ స్వరపరచగా, అనురాగ్ కులకర్ణి ఆలపించారు. ‘ఆది జ్వాల.. అనంత జ్వాల.. వైర జ్వాల.. వీర జ్వాల.. దైవ జ్వాల.. దావాగ్ని జ్వాల..’ అంటూ సాగే ఈ పాటలో సూర్య యుద్ధ వీరుడిగా కనిపిస్తున్నారు. దర్శకుడు శివ ఈ సినిమాను పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. కేఈ జ్ఞానవేల్‌రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీమూవీ డిస్ట్రిబ్యూషన్‌వారు తెలుగులో భారీగా విడుదల చేస్తున్నారు. దిశా పటాని కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీ డియోల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. యోగిబాబు ప్రత్యే పాత్ర పోషిస్తున్నారు. ఇదిలావుంటే.. సూర్య 44వ పుట్టినరోజు సందర్భంగా ఆయన తాజా సినిమా ప్రకటన మంగళవారం వెలువడింది. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించనున్న ఈ సినిమాను సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో సూర్య గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నట్టు గ్లింప్స్ చెబుతున్నది. పూజా హెగ్డే ఇందులో కథానాయిక.



# అన్ని సినిమాలకు

## బాప్‌గా జక్కన్న ఎస్ఎస్ఎంబీ 29

తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి ఎస్ఎస్ఎంబీ 29 . గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్టుగా టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి రాబోతుంది. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా ఇంటర్నేషనల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. కాగా ఈ సినిమాపై రాంగోపాల్ వర్మ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఓ ఇంటర్వ్యూలో ఎస్ఎస్ఎంబీ 29 అన్ని సినిమాలకు బాప్‌గా ఉండబోతుందని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు వర్మ. దీని గురించి వర్మ మాట్లాడుతూ.. ఆర్ఆర్ఆర్ తర్వాత ఎస్ఎస్ రాజమౌళి ఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ కోసం సాంకేతిక నిపుణుల బృందానికి అత్యధిక సమయాన్ని కేటాయిస్తున్నాడు. మహేశ్ బాబు, రాజమౌళి సినిమా మన ఊహలకు అందని విధంగా ఉండబోతుందనుకుంటున్నానన్నాడు. ఎస్ఎస్ రాజమౌళి విజయం తెలుగు సినిమాకు సంబంధించినదని నేను అనుకోవడం లేదు. ఒకవేళ అతడు (జక్కన్న) గుజరాత్ వ్యక్తి అయినా.. తను అలాంటి సినిమాలనే తెరకెక్కించి అవే అత్యున్నత శిఖరాలను వెళ్లేవాడంటూ ఆకాశానికెత్తేశాడు జక్కన్న. ఈ కామెంట్స్‌తో ఎస్ఎస్ఎంబీ 29పై అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. ఈ మూవీలో హాలీవుడ్ స్టార్‌తోపాటు వివిధ భాషలకు చెందిన నటీనటులు కనిపించబోతున్నారని తెలుస్తోండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమా కోసం మహేశ్ బాబు ఇప్పటికే లాంగ్ హెయిర్‌తో స్టైలిష్ లుక్‌లోకి మేకోవర్ అయ్యాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.



# ఆ సీన్స్ చేసేటప్పుడు గందరగోళానికి గురయ్యా



‘కథను బట్టి పాత్రలుంటాయి. పాత్రలు పండితేనే కథ పండుతుంది. కాబట్టే పాత్రధారులు సాహసాలకు సిద్ధపడాలి, త్యాగాలు చేయాలి. అలా చేయలేనివాళ్లు ఆర్టిస్టులుగా పనికిరారు.’ అంటూ నిర్మొహమాటంగా చెప్పేసింది అందాలభామ అంజలి. తాజాగా ‘బహిష్కరణ’ వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చిన అంజలి.. ఓ ఇంటర్వ్యూలో కథలో పాత్రల ప్రాముఖ్యం గురించి, తన కెరీర్ గురించి, ‘బహిష్కరణ’లో చేసిన ఇంటిమేట్ సీన్స్ గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. ‘సినిమా మీద ప్రేమతో ఈ రంగంలోకి వచ్చాను. నటన నాకు చాలా నేర్పింది. పాత్ర ప్రాధాన్యతను బట్టి నేను చేసిన హోమ్ వర్క్ నన్ను మనిషిగా మరోస్థాయిలో నిలబెట్టింది. ఓ పాత్ర కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నాను. ఓ పాత్ర కోసం డ్యాన్స్ నేర్చుకున్నాను. రీసెర్చ్ చేస్తూ ఉంటే జ్ఞానం ఆటోమేటిగ్గా పెరుగుతుందికదా. అందులో భయంకరమైన కష్టాలను అనుభవించిన సందర్భాలూ ఉన్నాయి. ‘నవరస’ అనే సిరీస్ చేసినప్పుడు కాస్ట్యూమ్స్ కారణంగా కొన్ని గంటలపాటు వాష్‌రూమ్‌కు కూడా వెళ్లలేదు. ఆ నరకం వర్ణనాతీతం.’ అని తెలిపింది అంజలి. ‘బహిష్కరణ’లో ఇంటిమేట్ సీన్స్ గురించి మాట్లాడుతూ ‘నా లైఫ్‌లో అలాంటి సీన్స్ చేయడం ఇదే ప్రథమం. చేసేటప్పుడు కొంచెం గందరగోళానికి గురయ్యాను. నా పరిస్థితిని గమనించి, లొకేషన్‌లో ఉన్న వాళ్లందర్నీ బయటకు పంపి ఆ సీన్స్ తీశారు. పాత్ర కోసం చేశాను. అది నటిగా నాధర్మం. అలాగే ‘గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి’లోని నా పాత్ర కోసం కూడా చాలా కష్టపడ్డా. పాత్రకైతే న్యాయం చేయగలంకానీ.. ఫలితం మన చేతిలో ఉండదు కదా.’ అంటూ చెప్పకొచ్చింది అంజలి.

# ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!



వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.
ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకుననా నిర్దిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.
ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..

**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

# వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.
కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.
ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కువట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

# అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



# వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.
అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

# తినరో భాగ్యము.. తర్బూజ!


ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.
అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

## వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

## పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.



ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

## అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**
**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**
**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**
**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**
**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**
**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**
**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

# ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.
ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.
ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

# ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్ధాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.
కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్ధాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

